జనవరి 2023
రు. 20/-

# చైతన్య

**సంకల్ప బలం**

సామాజిక విలువల మాసపత్రిక



## ‘2023’ సంవత్సరానికి స్వాగతం


పీలే


పీలే ఆటకు ఒక మచ్చు తునక




# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

జనవరి 2023

సంపుటి -12 సంచిక - 4



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


సంపాదకీయం 4
- ఎడిటర్

పూరీ జగన్నాథస్వామి వైభవం 8
- శ్రీ పోచినపెద్ది మురళీకృష్ణ

శుభాకాంక్షలు 11
- శ్రీ భువనచంద్ర

సంపద 12
- శ్రీ పింగళి వెంకటరమణారావు

ఒత్తిళ్లకు దూరమే ఆరోగ్యం 15
- శ్రీమతి భారతీ లక్ష్మి

మహాభారతం-మన జీవితం 17
- శ్రీచాగంటి శరత్ బాబు

పెళ్లిచూపులు 21
- శ్రీపింగళి వేంకట రమణారావు

తమ్ సూర్యం ప్రణమామ్యహం 25
- శ్రీ కొత్త రామానందం

హితోక్తులు 30
- శ్రీమతి తాళ్ళూరి లక్ష్మి

అనుభవాలను ....అంపశయ్య నవీన్ 31
- శ్రీ తుమ్మూరి రాం మోహనరావు

భారతీయ సంస్కృతి-కొన్ని ముఖ్యాంశాలు 35
- శ్రీ చిలకమర్తి దుర్గాప్రసాదరావు

గోదా కల్యాణం 38
- శ్రీమతి రజనీ రాణి కందాళం

అంతరార్థం 43
-శ్రీమతి అలివేలు మంగతాయారు మొక్కరాల

గీతోద్భవ స్థలం కురుక్షేత్రం 45
- శ్రీ హరగోపాల్ మత్స్యరాజ

శ్రీవచన భూషణం 48
- శ్రీ ముడుంబై వేంకటాచార్యులు

సాహచర్యం 50
- శ్రీమతి మాధవపెద్ది సత్యప్రియ



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రపంచంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.
2023 కొత్త సంవత్సరం సంబరాలు జరుపుకోవడంతో పాటు కొత్త సంవత్సరంలో జీవితం ఎలా ఉండాలో ప్రణాళికలు వేసుకుంటున్నారా? అలాగే కుటుంబం, మన రాష్ట్రం, దేశం గురించి కూడా ఎలా ఉండాలో ఆలోచించి, నిర్ణయాలు తీసుకుంటున్నారు కదా!

"మహాత్మా గాంధీ చెప్పినట్లు 'ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పు మొదట నీతోనే మొదలవ్వాలి'. కాబట్టి మనం కూడా ఎప్పటి లాగా ఉండి పోకుండా కొత్త కొత్త ఆలోచన లతో, మనకి వీలైనంతలో సమాజానికి మంచి పంచుతూ, మన చుట్టూ ఉన్నవారికి సహాయ పడుతూ మన జీవితాన్ని ఆనందమయం చేసుకుంటూ, 2023 వ సంవత్సరంలో భగ-వంతుడు సృష్టించిన ఈ సృష్టిని కాపాడుతూ సంతోషంగా గడుపుదామా !

## తెలుగు రాష్ట్రల్లోని వార్తలు

### తెలంగాణా విశేషాలు

#### కొత్త ఏడాదిలో కొలువుల జోష్

1365 గ్రూప్--3 ఉద్యోగాలకు టీ ఎస్ పీ ఎస్సీ ప్రకటన అత్యధికంగా ఆర్థిక శాఖలో 712. తెలంగాణా రాష్ట్రంలో 5,204 స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణా వైద్య ఆరోగ్య సేవల నియామక సంస్థ మెంబర్ సెక్రటరీ గోపీకాంత్ రెడ్డి శుక్రవారం నియామక ప్రకట-నను విడుదల చేశారు. అభ్యర్థులంతా జనవరి 25 ఉదయం నుండి ఫిబ్రవరి 15 వరకూ దరఖా-స్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఎటువంటి మార్పులు చేసుకోవడానికి అవకాశా-లు లేవు అని టీఎంహెచ్ఎస్ఆర్ బీ ప్రకటించింది. వ్యవసాయం, బీసీ సంక్షేమం, యువజన సర్వీసులు. గ్రూప్-2 లో మహిళలకు పెద్ద పీట వేసి, మొత్తం18 విభాగాల్లో 780 పోస్టులు ఉంటే, 350 మహిళలకు రిజర్వు అయ్యాయి. ఈ విధంగా కొలువుల జోష్ తో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతోంది. డీజీపీ మహేందర్ రెడ్డికి చార్మినార్ జ్ఞాపిక డీజీపీ మహేందర్ రెడ్డి తెలం గాణాకు అందించిన సేవలు మహోన్నతమైనవి అని హోంశాఖా మంత్రి మహమూద్ అలీ కొనియాడా-రు. డీజీపీగా అయిదేళ్లపాటు సేవలందించిన మహేంద్ర రెడ్డి శనివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హోంమంత్రి శుక్రవారం వారిని సన్మానించి జ్ఞాపికని అందజేశారు.

అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేశ్ నాస్తిక సంఘం తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు నరేశ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 19 న బైరి నరేశ్ అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వివాదాస్పదంగా మారి, ఈ విషయం సామాజికమాధ్యమా-ల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అయ్యప్పస్వాములు ఆందోళన చేపట్టారు.

### ఆంధ్ర ప్రదేశ్ లో వార్తలు

గ్రేడ్ --3 ఈవో పరీక్ష ఫిబ్రవరి 17. ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖలో కార్యనిర్వహణాధికారి(గ్రేడ్ -3 ) పోస్టులకు కంప్యూటర్ ఆధారిత ప్రధాన పరీక్ష 2023 ఫిబ్రవరి 17న నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఓ ప్రకటనలో పేర్కొంది.

ఆధారిత హాజరు అమలు ఉద్యోగులకు జనవరి నుండి ప్రభుత్వం లోని అన్ని విభాగాల ఉద్యో-గులకు ఆలస్యంగా వస్తే సెలవే అని సచివాలయం, విభాగాధిపతులు, జిల్లా కార్యాలయాల్లో

అమలు చేయాలనీ ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కార్యాలయ సమయం దాటిన తర్వాత 10 నిమిషాలు వరకూ అదనపు సమయం ఇవ్వాలని ఇంతకనే మించి మూడు సార్లు ఆలస్యంగా వస్తే సగం రోజు సెలవుగా ఖచ్చితంగా అమలు చేయాలని ఆర్థిక శాఖ ఆదేశించినట్లు సమాచారం. అలాగే ఆర్టీసీ ఉద్యోగులుకు జనవరి 16 నుండి ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానం (ఎఫ్ ఆర్ బీ ఏ ఎస్) అమలు చేస్తూ సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు ఉత్తర్వులు జారీ చేశారు.

జాగ్రత్తలు తప్పనిసరి -- విశాఖ పోలీసులు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2023 న్యూ ఇయర్ లోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ నేపథ్యంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని నగరవాసులకు విశాఖపట్నం పోలీసులు సూచించారు. ఆ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విశాఖనగరం పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్వాహకులపైనా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగన్ పాలనలో 2022 విధ్వంసాల సంవత్సరం

రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతీ ఏటా విధ్వంసాల సంవత్సరమే' అని తెదాపా అధినేత చంద్రబాబు విమర్శించారు. 'రాష్ట్రంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ కోల్పోయి మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారు ప్రతి పక్షంలో పలు మార్లు తెదేపా ఉన్నా, ప్రజలు ఎప్పుడూ ఇంత ఇబ్బంది పడలేదు' అని నెల్లూరు జిల్లా రాజుపాలెంలో చంద్ర బాబు మీడియాతో అన్నారు.

దేశీయ వార్తలు

ఆధార్ ను ఎక్కడపడితే అక్కడ వదిలేయకండి

---కేంద్రం ఆధార్ కార్డు కాపీలను ఎక్కడ పడితే అక్కడ వదిలివేయవద్దు అని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ ప్రజలకు సూచించింది. ఆధార్ ను ధైర్యంగా ఉపయోగించుకోవచ్చని, అయితే దాని వినియోగాన్ని గమనిస్తూ ఉండడం మంచిదని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ఆధార్ నంబర్ ను ఇతరులతో పంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీ ని ఎవ్వరితో పంచుకోవద్దని హెచ్చరించింది. గత 6 నెలల ఆధార్ వినియోగాన్ని యూఐడీఏఐ వెబ్ సైట్లో,
ఎం --ఆధార్ యాప్ లోనూ చెక్ చేసుకోవచ్చని సూచించింది. ఆధార్కు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఎదురైనా 1947 టోల్ ఫ్రీ నెంబర్ ను 24 గంటల్లో ఎప్పుడైనా సంప్రదించవచ్చని సూచించింది.

మకర సంక్రాంతి లేదా సంక్రాంతి భారతదేశంలోని హిందూ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యమైన పండుగగా నిలిచింది. సంక్రాంతి పండుగనే దేశంలో చాలా వైభవంగా జరుపుకుంటారు. మనదేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. సంక్రాంతి సమయం కేవలం పండగలా మాత్రమే చూడము.

అంతేకాదు సూర్యుడి మార్పును కూడా ఈ పండగ సూచిస్తుంది. సంక్రాంతి పండగను కొన్ని రాష్ట్రాల్లో మాఘి అని కూడ పిలుస్తారు. ఈ పండగ సూర్య భగవానుడికి అంకితం అని చెబుతుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఇది జనవరి మాసంలో జరుగుతుంది. సాధారణంగా సంక్రాతి ప్రతి ఏటా జనవరి 14వ తేదీ జరుగుతుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో మాత్రమే జనవరి 15వ

తేదీన జరుపుకుంటారు.
సంక్రాంతిని ఉత్తరాయణగా కూడా పిలుస్తారు. ఎందుకంటే మకర సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరం వైపు పయనిస్తాడని చెబుతారు. ఈ సమయంలో దేశవ్యాప్తంగా పంటలు చేతికొస్తాయి కాబట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో సంక్రాంతిని ప్రజలు జరు-పుకుంటారు. ఉత్తర భారతంలో నివసించే హిందువులు, సిక్కులు సంక్రాంతి పండగను మాఘీ అని పిలుస్తారు ఆ తర్వాత లోహ్రీ జరుపుతారు. గోవా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మకరసంక్రాంతిగా పిలుస్తారు. మధ్యభారత దేశంలో సుకరాత్ అని అస్సాంలో మఘ్ బిహు అని తమిళనాడులో పొంగల్ అని పిలుస్తారు. గుజరాత్‌లో గాలి పటాలను ఎగురవేస్తారు.

మానాలి --లేహ్ రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

--- రక్షించిన పోలీసు బృందాలు హిమపాతం కారణంగా హిమాచల్ ప్రదేశ్ రోహ్ తంగ్ పాస్ లోని అటల్ టన్నెల్ దక్షిణ ప్రాంత సమీపంలో 400 వాహనాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులను పోలీసు బృందాలు రక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ సహాయ కార్యక్రమాలకు 10 నుండి 12 గంటలు పట్టింది.

దేశంలో నీటి అడుగున తొలి మెట్రో రైలు సొరంగ నిర్మాణం

పశ్చిమ బెంగాల్ లో కోల్ కత్తా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద రూ 120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ దిగువున 520 మీటర్ల పొడవున నిర్మిస్తున్నారు. ఈ సొరంగాన్ని 45 సెకన్లలో దాటే మెట్రో రైలు ప్రయాణీకులకు కొత్త అనుభూతిని, ఆనందాన్ని మిగల్చనుంది.. లండన్ ప్యారిస్ కారిడార్ లోని యూరోస్టార్ సర్వీస్ మాదిరిగా రూపుదిద్దుకొంటున్న ఈ సొరంగ మార్గం వచ్చే ఏడాది డిశంబర్ కల్లా దీన్ని ప్రారంభిస్తారు.

ప్రధాని మోడీకి మాతృవియోగం

తల్లి మరణంతో తీవ్ర దుఃఖం లో ఉన్నప్పటికీ, ఆమె అంత్య క్రియలు ముగిసిన వెంటనే ప్రధాని మోడీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంపై కేంద్ర మంత్రులు, భాజాపా నాయకులూ ప్ర-శంసల వర్షం కురిపించారు. మోడీని కర్మ యోగిగా వ్యాఖ్యానించారు. అధికారిక కార్యక్రమాల-ను ఎట్టి పరిస్థితులలోను రద్దు చేసుకోవద్దని కేంద్రమంత్రులకు మోదీ చెప్పారని చెప్పారు.

అంతర్జాతీయం

ఫుట్ బాల్ దిగ్గజం పీలే --1940--2022

అంతర్జాతీయ ఫుట్ బాల్ సమాఖ్య'అత్యంత గొప్ప ఆటగాడు (ది గ్రేటెస్ట్ ) 'పీలే' నని అంతర్జాతీయ కమిటీ ప్రకటించింది. ఇప్పుడు ఆధునికత అద్దుకున్న ఆటలో ఫుట్ బాలర్లు చేస్తున్న ప్రతి విన్యాసా-న్ని దశాబ్దాల కిందటే కళ్ళకు కట్టిన మేధావి....పీలే .!
బ్రెజిల్ అనే దేశాన్ని ప్రపంచం గుర్తించేలా చేసింది ..ఫుట్ బాల్ అనగానే ఆ దేశం, ఆ దేశం పేరెత్త-గానే ఫుట్ బాల్ గుర్తొచ్చేలా చేసింది పీలే .. ఫుట్ బాల్ లో ఎంత అందముందో .. ఆ ఆటను ఎంత అందంగా ఆడొచ్చో ప్రపంచానికి చూపించి .. దశాబ్దాల తర్వాత ఇప్పుడు చూసినా తన విన్యాసాలకు అబ్బురపడే నైపుణ్యం చూపించిన అరుదైన సాకర్ నిపుణుడు ... పీలే .
అటువంటి పీలే యుగానికి ఒక్కడు. ఆ ఒక్కడూ ఇక లేరు అనేది అభిమానులు జీర్ణించుకోలేక

పోతున్నారు. సాకర్ మేటి ఆటగాడిగా ఎదిగిన 82 ఏళ్ల పీలే గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత క్యాన్సర్ తో కన్ను మూసారు. అతని స్వస్థలం అయినా సాంటోస్ లో మంగళవారం మంచాన పడ్డ తన 100 ఏళ్ల తల్లి నివాసం ముందు ఉంచి పీలే భౌతిక కాయాన్ని తరలిస్తారు. కుటుంబ సభ్యులు మాత్రమే అంత్య క్రియలకు హాజరు కానున్నారు.

43 దేశాలు ఒకేసారి  కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి.

అమెరికాలో అయితే మనకి జనవరి 1 ఉదయం అయినప్పుడు అక్కడ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతుంది. రష్యాలో అయితే నూతన సంవత్సర వేడుకలు రెండు సార్లు జరుపుకుంటారు. నూతన సంవత్సరాన్ని చైనా, సౌదీ, అరేబియా  వియత్నాం దేశాలు  జనవరి 1 న జరుపుకోవడం లేదు . అక్కడ క్యాలెండర్ ప్రకారం  అక్కడ న్యూ ఇయర్ వేడుకలు జరుగుతాయి.  2022 వ సంవత్సరంలో అంటా కోవిడ్ బారి నుండి ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఈ సంవత్సరం ప్రపంచాన్ని కోవిడ్  పూర్తిగా వదల్లేదు. చైనాలో కొత్త వేరియంట్లు ఉధృతి చూపిస్తోంది. జపాన్ అమెరికా దేశాల్లో  కూడా కేసులు పెరుగుతున్నాయి. దీంతో పలు దేశాల్లో అంతర్జాతీయ ప్రయాణీకులపై  ఆంక్షలు విధించడం మొదలు పెట్టాయి.

కొత్త సంవత్సరంలో వేడుకలకు  ఎక్కువ మంది పాల్గొనకుండా ఉండడం చాలా ముఖ్యం. అలాగే మాస్క్ ధరించడం తప్పనిసరి. గుంపులుగా ఉండకుండా, ముఖ్యంగా రాజకీయనాయకులు  నిర్వహించే మీటింగుల  గురించి కూడా చాలా ఆలోచించవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా హైదరాబాదు  లో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని, దూరాలను ఫంక్షన్లకు ఒకరినొకరు  ఆహ్వానించుకునే అలవాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే బంధు వర్గంలో  చాలా మంది ఇబ్బంది పడుతున్న విషయం ముఖ్యంగా ఏమిటంటే ఎవరైనా ఫంక్షన్ కి పిలిచారంటే  భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. అసలే దూరాల వల్ల, సమయాభావం వల్ల దగ్గర బంధువులు కూడా కలవడం కష్టం అవుతుంటే, ఫంక్షన్ కోసం వెళ్ళడానికి క్యాబ్ కే 1000 రూపాయలు అవుతుంటే గిఫ్ట్ కూడా ఏమి ఇస్తాము? అనే తర్జన భర్జన ఏర్పడుతోంది. కాబట్టి దీనికి ఒక మార్గం మనందరం అవలంబిస్తే  బావుంటుంది. శుభకార్యానికి పిలిచేవారు ఆ ఇన్విటేషన్ లోనే  మీరు మా  ఇంటికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించి, విందు చేయవలసిందిగా కోరుతున్నాం. ఎటువంటి వంటి గిఫ్ట్ లు తీసుకురావద్దు మా మీద ప్రేమతో రండి. అలాగే, మీరు ఎంత మంది వస్తారో  తప్పక తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. అనే మెస్సేజ్  కూడా పెట్టండి. మనం అందరం నూతన సంవత్సరం నుండి ఈ మార్పు చేసుకుందామా!  ఆలోచించండి . మనం అందరం కలిసి మెలిసి  ఉంటూ , అందరం  మనకి  అనుకూలంగా సుఖ జీవనాన్ని సాగిద్దామా  ? మీ అభిప్రాయాలు కూడా తెలియజేయండి . మీ ఆలోచనలు కూడా మాతో  పంచుకుంటారు  కదూ ! నూతన సంవత్సర శుభాకాంక్షలతో  , ప్రతీ  క్షణం అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ

.... మీ

చైతన్యం సంకల్పబలం ఎడిటర్ .



తీగవరపు శాంతి

# పూరి జగన్నాధ స్వామి వైభవం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



పూరి జగన్నాధుని రధయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైె నది.కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాధ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

స్కాందపురాణాంతర్గతమైన జగన్నాధ క్షేత్ర మాహాత్త్యాన్ని యధామూలంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము. చదవండి, చదివించి మోక్షాన్ని పొందండి.

- సంపాదకురాలు

**43 వ అధ్యాయం**

**డోలోత్సవం**

ఫాల్గుణ మాసంలో డోలోత్సవం నిర్వహించాలి. ఈ ఉత్సవానికి స్వామిని"గోవింద"అను అర్చామూర్తిగా అలంకరించాలి. స్వామి ఎదురుగా పదహారు స్తంభాలతో, సమకోణాలతో, నాలుగు ద్వారాలు కలిగిన ఒక వేదికను నిర్మించాలి. వేదికపై నేరేడు చెక్కతో ఒక ఆసనాన్ని ఏర్పాటు చేయాలి. మూడురోజులుకాని, ఐదురోజులుకాని "ఫల్గూత్సవాన్ని" నిర్వహించాలి.

ఊయల మండపానికి ఎదరుగా ఫాల్గుణ శుద్ధ చతుర్దశి రాత్రి అగ్ని ఉత్సవాన్ని నిర్వహించాలి.బ్రాహ్మణుడు, భూమిని సమంగా చేసి, గడ్డి పరిచి, దానిపై అగ్నిని ఉంచాలి. యధావిధిగా పూజించి, గుమ్మిడికాయ పగుల కొట్టాలి. అర్చామూర్తిని మండపం చుట్టూ ప్రదక్షణ చేయించాలి. ఈ యాత్ర పూర్తి అయ్యేవరకు అగ్ని హోత్రాన్ని రక్షిస్తూ ఉండాలి. తెల్లవారు జామున అర్చామూర్తిని స్వామి విగ్రహం ఎదుట ఉంచి ఉపచారాలతో పూజించాలి. అర్చామూర్తిని పరంజ్యోతిగా భావించి నిర్మాల్యాలను తీసివేసి, బ్రాహ్మణుడికి సమర్పించాలి. ఇప్పుడు అర్చామూర్తి సాక్షాత్తు స్వామిగా భావించాలి. అర్చామూర్తిని రత్నాల పల్లకిలో కూర్చోబెట్టి, వివిధ వాయిద్యాలతో, జయ జయ నినాదాలతో ఛత్ర చామరాదులు పట్టుకొని ఊరేగించాలి. ఈ ఉత్సవాన్ని



చూడడానికి దేవతలు, ఋషులు వస్తారు.(1-15)

స్వామిని ఆసనంపై కూర్చోబెట్టి,పూజాదికాలు నిర్వహించి,మహాస్నాన విధి ప్రకారం స్నానం చేయించాలి. పంచామృతాలతో అభిషేకం చేయాలి.శ్రీ సూక్తం చదువుతూ గంధపు నీటితో స్నానం చేయించాలి. నూతన వస్త్రాలు ధరింపచేసి, నీరాజనాలు ఇచ్చి భవనం చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణ చేయించాలి. (16-18)

అర్చామూర్తిని ఊయల మండపానికి తీసుకు వచ్చి, మండపం క్రింద ఏడుసార్లు ప్రదక్షిణ చేయించాలి. తరువాత మండపం పైకి తీసుకు వెళ్లి ఏడుసార్లు ప్రదక్షిణ చేయించాలి. ఈ విధంగా యాత్ర ముగిసిన తరువాత స్వామిని ఇరపై ఒక్కసార్లు పల్లకీలో ఊరేగిస్తూ ప్రదక్షిణ చేయించాలి.(19-20)

స్వామి డోలోత్సవం ఈ విధంగా ఆచరించాలని బ్రహ్మ ఇంద్రద్యుమ్నుడికి చెప్పాడు. స్వామిని



చక్కని వస్త్రాలతో అలంకరించి, వివిధ ఆభరణాలతోఅలంకరించాలి.శంఖ, చక్ర, గదాదులను అలంకరింప చేయాలి. లక్ష్మీ దేవి పక్కనే ఉంటుంది. కిన్నరులు, కింపురుషులు, యక్షులు, అప్సరసలు స్వామి వెంట వాయిద్యాలు వాయిస్తూ, నాట్యం చేస్తూ ఊరేగుతూ ఉంటారు. బ్రహ్మాది దేవతలు ఆకాశంలో స్వామికి నమస్కరిస్తూ ఉంటారు.(21-30)

గంధంపొడి చల్లుతూ స్వామిని ఊరేగించాలి. స్వామి ఆ వనం మధ్యలో ఉన్న కడిమి చెట్టు దగ్గర గోపికలతో విహరిస్తున్నట్లుగా భావించాలి. ఊయలలో స్వామి, విహరిస్తున్నట్లుగా భావిస్తూ, ఊయలలో స్వామిని కూర్చోబెట్టి ఊపుతూ ఉండాలి. ఈ విధంగా డోలోత్సవం ఏడు రోజులు నిర్వహించాలి.(31-37)

ఈ సమయంలో స్వామిని దర్శించు కొన్నట్లయితే బ్రహ్మహత్యాది పాతకాలు పోతాయి. స్వామి ఊయలని మూడుసార్లు ఊపినట్లయిన భుక్తి, ముక్తి లభిస్తుంది. అజ్ఞానం నశిస్తుంది. రెండు సార్లు ఊపినట్లయితే గోహత్యాది పాతకాలు పోతాయి.ఊయల ఊగుతున్న స్వామిని దర్శించుకుంటే త్రితాపాలు నశిస్తాయి. ఈ యాత్ర నిర్వహిస్తే రాజు చక్రవర్తి అవుతాడు. బ్రాహ్మణుడు నాలుగు వేదాలు చదినంతటి జ్ఞానాన్ని పొందుతాడు.(38-43)

స్కాందపురాణంలోనివైష్ణవ ఖండంలో, పురుషోత్తమ క్షేత్ర వైభవంలో, డోలోత్సవం అను నలభై మూడవ అధ్యాయం సమాప్తం.



# శుభాకాంక్షలు

చి. చైతన్యం సంకల్పబలానికి
శ్రీమతి శాంతి  తీగవరపు గారికి
శ్రీ ప్రసాద్ తీగావరపు గారికి
తీగవరపు వంశానికి
రచయితలకి, రచయిత్రులకుకీ
వ్యాసకర్తలకీ, ప్రత్యేక ఫీచర్లు వ్రాసే  ముఖ్యులకీ
ప్రపంచమంతా పరచుకున్న
చైతన్యం సంకల్పబలం శ్రోతలకీ, ప్రేక్షకులకీ,
చదువరులకీ
చైతన్యం పత్రికాభిమానులకి
తెర వెనుక కృషి చేసే సాంకేతిక నిపుణులకి
ఉత్తరాలతో తమ స్పందనను తెలియపరిచే
ఔత్సాహికులకీ
అందరికీ నా నూతన సంవత్సర
శుభాకాంక్షలు
నమస్సులు
ఈ ఆంగ్ల సంవత్సరం అందరికీ
ఆయురారోగ్య, ఐశ్వర్య, ఆనందాలను
మెండుగా అందించాలనీ -
మన చైతన్యం సంకల్పబలం మరింత
ఉత్సాహంతో, ఉత్తేజంతో
బలంగా అడుగులు ముందుకు వేయాలనీ
కోరుకుంటూ
- మీ భువనచంద్ర

# సంపద



రంభుడిది లజ్జవల్లి గ్రామం. వాడికున్న ఆస్ ఓ గుడి తి సె.... రెండు వేప చెట్లు , ఓ గేదె. ఇక ఆధార పడ్డవాళ్లయితే భార్య, ఇద్దరు పిల్లలు. పొద్దున్నే కూలికి పోతాడు. రెక్కలు ముక్కలు చేసుకుని ఆ రోజుకి కావలసింది సంపాయించుకుంటాడు.

వేప చెట్ల కింద నులక మంచం వేసుకుని ' తత్వాలు' పాడుకుంటూ హాయిగా పడుకుంటాడు. భార్య చుక్కమ్మ కూడా అణుకువ కలదీ, పొదుపరీ. పిల్లల్ని ' పాక బడి' లోకి పంపాక పక్కనున్న అడవిలోకి పోయి, ఎండు పుల్లలు,విసళ్ తళుకుట్టే అడ్డాకులు తెచ్చుకుంటుంది. చీపుళ్లు కుట్టే చీపులు పొదలకి అడవిలో లోటేముందీ! అందుకే వాటిని కొడవలితో కోసి, మూటలు కట్టి తెచ్చి, చక్కని చీపురు కట్ట లాగా కట్టి అమ్ముతుంది. కొబ్బరాకు చీపుళ్లు కూడా తయారు చేస్తుంది. కూలీగా రంభుడి సంపాదన ఎంతో 'చుక్కి' సంపాదన కూడా దాదాపు అంతే. చుక్కి సంపాదనతోటే పిల్లలకి బట్టలు కొద్దో గొప్పో నగలు అమరుతున్నాయి.

వాళ్ళ అదృష్టం ఏమో గానీ చెట్ల నిండా పిట్టలే. కాకి గూళ్ళు, పిచ్చుక గూళ్ళు బోలెడు. అవి కాక వేప కాయలు, పళ్ళు వచ్చేసరికి పచ్చ పచ్చని చిలుకలు గుంపులు గుంపులుగా వాలుతుంటాయి. అన్ని రకాల పక్షుల కిలకిలారావాలతో, అరుపులతో ప్రతి ప్రభాతమూ వాళ్లకి సుప్రభాతమే.

ఉన్నట్టుండి ఓ రోజున వాళ్ళింటికి 'రామ సంపదయ్య' 'కృష్ణ దాసి' అనే దంపతులొచ్చారు. వాళ్లిద్దరూ చుక్కమ్మకి స్వయానా మేనత, మేన ్త మామలు .

'సంపదయ్య' కి ఆర్భాటమూ, హడావిడే కాక కాస డ్త బ్బున్న వాడిననే గర్వమూ ఎక్కువే. కృష్ణ దాసికంటే ఆమె అలంకరించుకున్న ఆభరణాల బరువే ఎక్కువ.

ఏమే చుక్కీ ... ఎంత కాలం యీ వెధవ పల్లెటూళ్ళో వుంటారే? ఆ పిచ్చి పాకబడిలో చదివి నీ పిల్లలు ఏం పైకొస్తారూ? వచ్చిన ప్రతి సారీ చెబుతూనే వున్నాను కదా... హాయిగా మా బస్తీవొస్తీచ్చెయ్యమనీ.!!,ఆ ఇంట్లో వున్నా ఏకైక బెంచీ మీద ఇబ్బందిగా కూర్చుంటూ అన్నది కృష్ణదాసి.

"వచ్చి ఏం చెయ్యం అత్తా? ఆయనకీ కూలిపని తప్ప మరోటి రాదాయె. ఇక నా సంగతంటావా ... అడివి తల్లి దయ వల్ల కొద్దో గొప్పో డబ్బులు దొరుకుతున్నాయి. వున్నవూరు వదిలేసి అక్కడకి వస్తా మనుకో, తల దాచుకోవాలన్నా ఆద్దెకి వేలకివేలు పొయ్యాలి కదా! ఇక్కడైతే ఏదో గవర్నమెంటోళ్ల పాకబడి వుంది. ఇహ అక్కడికొస్ వీళతే ళ చదువులకి డబ్బు కుమ్మరించాల్సిందేగా? అదీ గాక బస్తీ కొస్తే నేనేం చేయాలి? ఈ ఇంట్లో నో ఆ ఇంట్లో నో పాచి పనికి కుదురుకోవాలి. యజమానులనే మాటల్తో పాటు తిట్లనీ భరించాలి. ఇక్కడైతే

నేనే రాణీ, నేనే మంత్రి. ఓ పోరూ లేదు, పొత్తూ లేదు", నిశ్చింతగా అన్నది చుక్క.

'మంచిమాటన్నా-వే అమ్మాయ్! చక్కని మాట. మేం బస్తీలో ఉండి ఏం బావు స్తీ -కుంటున్నాం? ఏదో తలలో ఓ నాలుకుంది గనక దాన్ని ఉపయో-గించి లక్షాధి కారినయ్యాను. పి-ల్లలకి ఆయామన్న సంబంధాలు చేసి వాళ్ళకో దారి చూపించాను. ఏ మాటకామాటే చెప్పుకోవాలి. నేను కూడ మా పల్లెటూళ్ళో ఉండిపోతే ఇలా ఉండేవాడినా? అయినా చుక్కమ్మా, మనం ఆలోచిం-చాల్సింది మన గురించి కాదు, మన పిల్లల భవిష్యత్తు గురించి. పోనీ ... మీరు ఇక్కడే హాయిగా ఉండిపోతారనుకుందాం. ... రేపు మీ పిల్లలు కూడా కూలీ నాలీ చేసుకుంటూ, అడవిలో పుల్లలేరుకుంటూ వుంటారా?' ప్రశ్న రేకెత్తిం చాడు సంపదయ్య.

చుక్కమ్మ ఆలోచనలో పడింది. వాళ్లిద్దరూ చెప్పింది సబబుగానే ఉంది. "మరి బస్తీలో బ స్తీ తికేదె-ట్టా ?" ఓ గంట తరువాత అన్నది. "అట్టా అడుగు, చెబుతాను. రే-పట్నుండీ బడి సెలవలే గనుక నువ్వూ పిల్లలూ రండి. నా కూతురు సావిత్రి బంగాళాకి ఔట్ హౌస్ ఉంది. అందులో ఉందురు గాని. ఏదో నీకు పని దొరికేంత వరకూ, సావిత్రి ఆలనా పాలనా చూస్తుం డు. దానికీ మొన్నీ మధ్యనే మూడో కాను-పయ్యింది. మేమే ఉందుము, కానీ అబ్బాయికీ లేకలేక బిడ్డ పుట్టే వేళ. కోడలికి తొమ్మిదో నెల. కోడలు వాళ్ళది పల్లెటూరు కనుక అన్ని సౌకర్యాలు వుంటాయని మేమే పురుడు పోస్తున్నాం. ఓ నెలా రెండు నెలల్లో నువ్వూ, పిల్లలూ కాస బ స్తీకి అలవాటు స్తీ పడతారు. రంభుడ్ని కూడా పి-లిపిద్దాము. నువ్వు ఏమాత్రం మొహమాట పడకుండా నెలకి అయిదు వందలు సావిత్రి-తో ఇప్పిస్తా ను. అయినదానివి నువ్వు. అందుకే అడగడానికి వచ్చాం", అన్నాడు సంపదయ్య.

మనసులోనే లెక్కలు వేసుకుంది చుక్క. రోజుకి పది రూపాయలు సంపాదిస్తా-డు రంభుడు. నెలకి అయిదు వందలంటే రంభుడి సంపాదన కంటే చాలా ఎక్కువ. భోజనాలు అవీ సావిత్రి ఇంట్లో వెళ్ళిపోతే ఎట్టా చూసినా నెలకి నాలుగు వందలు వెనకేయ్యొచ్చు. రంభుడు సం-పాదించేది ఇక్కడ ఎలానూ సం-పాదిస్తా డు. చుక్కమ్మకి వచ్చిన ఆలోచన ఒక్కటే. రంభుడు ఈ అవకాశాన్ని అంది పుచ్చుకుం-టాడా, వదిలెయ్యమంటాడా అనేదే. రంభుడు సాయంత్రానికి వచ్చాడు.

" అది కాదోయ్ అబ్బాయ్ ... ఈ కూలి పని బస్తీలో అయి స్తీ తే రోజుకి కనీసం యాభై వస్తాయి. అంటే నెలకి పదిహేను వందలు. నువ్విక్కడ తెచ్చుకునే దానికన్నా ఐదురెట్లు ఎక్కువ. అదీగాక నీ బిడ్డలు దొర బాబుల్లా పెరుగుతా-రు. ఈ గేదెని అమ్మేసి, ఆ రెండు చెట్లు అమ్మేసి, వచ్చి దానితో ఓ కొట్టు పెట్టు కుని, ఇక్కడ వున్నా నీ చుట్టు పక్కల వాళ్ళతో విసరాకులు త కుట్టించీ, చీపుళ్లు కట్టించీ అవన్నీ నీ షాపులో పెట్టు కున్నా ఏడాదికి కనీసం యాభై వేలు సంపాదిం-చగలవు. తోడూ నీడగా మేమూ ఉంటాము", అన్నాడు సంపద-య్య. మధ్య మధ్యలో మాటలు తనూ అందించింది కృష్ణ దాసి.

నెల రోజుల్లోపలే చుక్కమ్మ, పిల్లలూ సావిత్రి ఇంటి ఔట్ హౌస్ లో దిగారు. పిల్లలకీ ఉత్సాహం-గానే ఉంది బస్తీని చూస్ స్తీ . తే సావిత్రి చుక్కమ్మని వరస పెట్టి పిలిచినా, పని దగ్గర మాత్రం యజమాను-

రాలిలాగా ప్రవర్తిస్తోంది. "ఎవరింటిదగ్గరైనా ఒకేలా ఉండాలి. చుట్టాలనుకుని నెత్తెక్కకూడదు కదా !" అని చుక్కమ్మే సర్దుకుంది.

పెళ్ళాం, పిల్లలు బస్తీలో స్తీ ఉండడం, తాను ఒంటరిగా ఉండడం రంభుడికి కొతగా త ఉంది. పొద్దు వాలాక రంభుడికి పొద్దు పోవడం లేదు. అందుకే పొద్దు పోవడం కోసం మిత్రులతో కలిసి బాతాఖానీ వేస్తున్నాడు.కొతగా చుట్ తే టఅలవాటైంది. అప్పుడప్పుడు స్నేహితుల బలవంతం మీద 'గుక్క' కూడా వేస్తున్నాడు.

రెండు నెలల తరువాత గాలి మళ్ళి, పిల్లల్ని చూడడానికి బస్తీకి పోయాడు రంభుడు. స్తీ బస్తీ వస్తీ న్నె చిన్నెలన్నీ దగ్గరుండి మరీ చూపించాడు సంపదయ్య. పిల్లలూ, చుక్కమ్మ కూడా రంభుడిని చూసి చాలా సంతోషించారు.

బస్తీ నుంచి ఊరికి తిరిగొచ్చిన రంభుడికి ఊళ్ళో ఉండబుద్ధికాలేదు.రెండు చెట్లూ బేరానికి పెట్టాడు, ఇళ్లస్థలం సంగతి తరువాత చూసుకుందామని.

ఏభై ఏళ్ల వయసు గల వేపచెట్లు బ్రహ్మాండంగా పెరిగినవి. చెట్టు కి అయిదు వేల ధర పలికింది , నరకడానికి చెట్టు కి వెయ్యి ఇస్తా - మన్నారు బేరగాళ్ళు. ఆ వెయ్యి కలిపితే చెట్టు కి ఆరు వేలు దొరుకుతాయి కదా అని ఆశ పడి, "అయ్యా! నేనే నరికి ఇస్తా ను" అని అన్నాడు రంభుడు. చేవ పట్టి ఉండడంతో నరకడం అంత తేలిక కాలేదు. మధ్యాహ్న మయ్యే సరికి ఓ పక్క చెమటలు, మరో పక్క నెప్పులతో రంభుడికి 'చాలి' వచ్చింది. నీడ చూసుకుని చెట్టు మొదలుకి ఆనుకుని సేద తీరుతున్నాడు రంభుడు.

"ఏరా రంభుడూ, చెట్లు అమ్ముతున్నావని విన్నాను. చూత్తే నిజంగానే అమ్మినట్టు న్నావు. ఒరే .... ఒక్క పాలి ఆలోచించు . నువ్వీ చెట్టు ని నరుకుతున్నా, అది నీకు నీడే యిస్తోం ది కాదూ ? బస్తీ మాయలో పడి నువ్వు నరికేది చెట్టు ని కాదురా ... నీ బతుకుని. అన్నీ అమ్ముకుని బస్తీకి పోయి స్తీ నువ్వు బతికే బతుకేంటో తెలుసా? బానిస బతుకు. ఒరే మనిషికి ఏం గావాల్రా? ఎవడ్రా ఈ లోకంలో శాశ్వతం? ఈ చెట్టు నీడ నీది. నీ నీడని నువ్వు నరికేసి పరాయి నీడలో ఎంత కాలం బతుకుతావురా? పిల్లల్ని చదివించు. ఏం? పల్లెటూళ్ళో చదివిన పిల్లలు బస్తీలని ఏలడం లేదా ? బ స్తీ స్తీ-స్తీల్లో లక్షలు పోసి చదివించినోళ్లు పోరంబోకులు కావడం లేదా? ఆలోచించు", రంభుడి ఎదుట కూర్చుని అన్నాడు మల్లయ్య తాత. ఆయనుండేదీ ఆ వీధే.

చేతిలో గొడ్డలి వంకా, చెట్టు వంకా చూసాడు రంభుడు. పొద్దున్నించీ కష్టపడితే కొన్ని అంగుళాలు మాత్రమే తెగింది.

" ఎన్ని దెబ్బ లైనా ఓర్చుకుంటాను... కూలిపోయేదాకా నీకు నీడని ఇస్తూనే ఉంటాను బిడ్డా' అన్నట్టు ఊగాయి చెట్టు కొమ్మలు. పక్షిపి ల్లలు కిలకిలలాడాయి చిరుగాలికి.

"కొట్టను తల్లీ ....నిన్ను గొడ్డలితో కొట్టి నరకను. తాతా, నా కళ్ళు తెరిపించావు. చెట్టు కి మించిన చుట్టం లేదు. తృప్కి తి మించిన సంపద లేదు. నువ్వు సల్లగా ఉండాల .... చెట్ల నీడన నేను చల్లగా ఉండాల .." లేచి చెట్టు ని నిమిరి కళ్ళు తుడుచుకున్నాడు రంభుడు. "రేపెల్లి చుక్కమ్మ నీ, పిల్లలనీ తీసుకురావాల" అని కూడా నిర్ణయించుకున్నాడు.

శుభం.

మళ్ళీ కలుద్దాం

భువన చంద్ర.

# ఒత్తిళ్లకు దూరమే ఆరోగ్యం

చైతన్యం పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలు ఎక్కువగా వాడే పదం 'స్ట్రెస్' (ఒత్ స్ట్రెడి). తి పిల్లలైతే పరీక్షలు, ర్యాంకులు, ఎంట్రన్స్ లో, ఇంటా, అటు బయటా ఒత్తిడికి తి లోనవుతూ, అలసటకు లోనవుతుంటారు. పెద్దలు ఆఫీసు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, నడి వయస్సులో కుటుంబ బాధ్యతలు, ఆరోగ్యం ఇల్లా వారికి అన్ని కోణాల్లో... జీవితం ఒత్తిడిమతి -యంగానే అనిపిస్తుం ది. అయితే చిన్న చిన్న చిట్కాలతో శారీరక సంరక్షణ, పోషణలతో ఆ ఒత్తిడితి -ని జయించి తిరిగి ఉత్సాహంగా మన పనుల్లో మరింత శక్వంతి -తంగా మానసిక ఉల్లాసంతో పాల్గొనవచ్చు.

ప్రస్తుతం అంతా ఆర్గానిక్ పదార్థాలు, తైలాలు ఇతర నాచురల్ ఉత్పత్తులపై మొగ్గు చూపుతున్నారు. సహజసిద్ధ పదార్థాల వినియోగం శారీరకంగా, మానసికంగా కూడా ఎంతో మంచిది. ఏ పదార్థము వాడినా సైడ్ ఎఫెక్ట్ ల భయం ఉండదు. ఇది మనకి పడుతుందా, పడకపోతే వచ్చే పరిణామాల గురించి పెద్దగా ఆలోచించవలసిన పనే ఉండదు. కొద్ది సమయాన్ని మనకోసం కేటాయించుకుంటే ఆనందంగా, ఒత్తిడికి దూరంగా, తి ప్రశాంతంగా గడపవచ్చు.

ఉదాహరణకు: ఇది శీతాకాలం. చలికాలంలో శరీరం బిగపట్టి, చర్మం పొడిబారినట్లు అవుతుంది. ముఖ్యంగా పాదాలు పొడిబారి, మడమలు పగులుతుంటాయి. సాయంత్రం ఇంటికి చేరగానే కాళ్ళు కడుక్కుని, ఒక వెడల్పు టబ్ లో అయిదారు మగ్గు ల వేణ్ణీళ్ళు పోసి అందులో ఉప్పు, గ్లిసరిన్ లేక ఆలివ్ ఆయిల్, కాసిని నిమ్మరసం చుక్కలు వేసి, కాళ్ళు అందులో ఆ నీరు వేడి చల్లారేవరకు ఉంచుకుని, తరువాత బయటకు తీసి సున్నిపిండి, పెరుగుతో బాగా రుద్దాలి. వేళ్ళతో మడమల మధ్యలో మసాజ్ లాగా చేస్తూ, పైకీ క్రిందకి చేతుల్ని పాదాలపై నొక్కుతూ, రుద్ది కడిగి వెయ్యాలి. మెతని బట్టతో పాదాలు తుడుచుకుని, గోళ్లు కత్రింతి చుకుని, చక్కగా గోళ్ళ చుట్టూ ఉండే మృతకణాలను తీసివేసి, శుభ్రపరచుకోవాలి. ఇప్పుడు మనకు నచ్చిన క్రీము, లేక మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఈ కొద్దిపాటి సంరక్షణ మనకి ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తుం ది. ఇక కాళ్లకు చలికాలం కాటన్ సాక్సులు వేసుకోవడం ఎంతో మంచిది. అలాగే ఎత్తు మడమల చెప్పులు ఎప్పుడూ వాడడం మంచిది కాదు. అలాగే టి వి చూస్తూ, కంప్యూటర్ పై పని చేస్తూ కూడా పాదాలను ముందుకు వెనుకకు కదపడం, గుండ్రంగా తిప్పడం, లేచి నిలబడి మునివేళ్లపై పూర్తి బరువు ఆన్చడం, అదే విధంగా మడమలపై వెనక్కి అన్ని బరువు ఆన్చడం చెయ్యడంవల్ల రకప్త -సరణ బాగా అవుతుంది. మన బరువు మొత్తం మన పాదాలపై ఆధారపడుతుంది కాబట్టి పాదాలకు తరచూ ఇలా పోషణ, సంరక్షణ ఇవ్వడం ద్వారా ఒత్తి తి నుండి రిలీఫ్ అయినట్లు అని-10 సామాజిక విలువల మా-సపత్రిక జనవరి 2018 పిస్తుంది. అలాగే చేతులు: అబ్బా ఇంకో రెండు చేతులు ఉంటే బావుండును అనిపిస్తూ ఉంటుంది ఒక్కోసారి.

మన చేతులు చేసే పనులు అన్నీ ఇన్నీ కావు. చపాతీ పిండి పిసకడం, పిల్లలకు జడలు అల్లడం, కీబోర్డ్ మీద నాట్యమే చెయ్యాలి. ఆ చేతులకూ గారాబం అవసరమే. ఒక్క పది నిముషాలు వాటికోసం కేటాయిస్ మతే రింత ఉత్సాహంగా మీకోసం చేతులు చాపుతాయి.



గోరువెచ్చని నీటిలో చేతులను ఉంచుకోవడం, వేళ్ళ మధ్యలోంచి కడుక్కోవడం, గోళ్ళ రంగు తీసేసి గోళ్లను కత్రింతి చుకోవడం, సున్నిపిండితో చేతిలోకి చేతిని తీసుకుని, మర్దన చేస్తూ అరచేతి భాగం వెనుక, వేళ్ళ సందుల్లో మణికట్టు భాగం క్రిందకు పైకి కదుపుతూ వేళ్ళు మడచి, తెరుస్తూ మర్దన చేసి కడుక్కోవాలి. అటు తరవాత చక్కని క్రీము రాసుకోవాలి.

ఆరోగ్యంగా, మెరుస్తూ కనబడే మీ చేతులు మీలో కొత ఉ్త త్సాహాన్ని నింపుతాయి. ముఖానికి, మెడకి ఆవిరిపట్టడం, గంధం పొడి పాలలో కలిపి ముఖానికి, మెడకి రాసుకోవడం, ఆరాక కడిగివేయడం; తలకు గోరు వెచ్చని నూనె మర్దన చేసుకోవడం, తలకి మెంతిపిండి, పెరుగు పెట్టు కుని ఆరాక కడుక్కుని తలంటుకోవడం, మీద నలుపుకి నిమ్మరసం సెనగపిండి మర్దన చేసుకోవడం, చక్కని ఫలరసాలు, కొబ్బరినీళ్లు , మజ్జిగ ఎక్కువగా త్రాగడం, స్నానానికి వాడే నీటిలో గులాబ్ జల్ వేసుకోవడం, ఉడుకులోన్ వేసుకుని స్నానం చేయడం, వీలున్నప్పుడు చెవుల దుద్దు లు మార్చడం, మెడలోని నగలను రుద్ది కడుక్కోవడం, చిన్నగా హెయిర్ స్టయిల్ మార్చడం, బొట్టు సైజు మార్చడం; అలాగే మగవారు వారి హెయిర్ కటింగ్ లో మార్పులు చేయడం, సన్నని మీసకట్టు , చిరుగడ్డం ; ఇలా చిన్న చిన్న మార్పులు, స్టైల్ గా అప్ డేట్ గా ఉండడం కూడా మనలో కొత ఉ్త త్సాహాన్ని నింపుతుంది. దీనికి తోడు తరగని ఆత్మవిశ్వాసం, మన చిరునవ్వు మనల్ని ఒత్తిడికి దూరంగా ఉంచు తి తుంది. కొద్ది సమయంలో అతి తక్కువ ఖర్చుతో కొండంత ఆనందాన్ని, ఆహ్లా దాన్ని పొందవచ్చు. మరి వత్తిడికి దూరంగా తిపోషణకి, సంరక్షణకి దగ్గరగా అడుగులు వేద్దాం పదండి.

చక్కని వ్యాయామం, ఉల్లాసా -న్నిచ్చే సంగీతం, ఆత్మీయులతో కాసేపు కబుర్లు, ఇంట్లో ని సామాన్లను, ఫర్నిచర్ ను కొద్దిగా అటు ఇటు మార్చి వేరే తీరుగా సర్దుకోవడం ఇలా ఆనందాన్ని మనం వెదికితే ఆనందం మనతోనే ఉంటూ ఉత్సాహంగా ఉండేలా చేస్తుం ది. వచ్చే నెలలో మరిన్ని మంచి సంగతులతో మళ్ళీ కలుద్దాం .

నమస్తే

భారతీశర్మ

# మహా భారతం - మన జీవితం



చాగంటి శరత్ బాబు

మహాభారతం గురించి వ్యాసమహర్షి స్వయంగా చెప్పిందే-
"ఇక్కడ లేనిది ఇంకెక్కడా ఉండదు. ఇంకెక్కడా లేనిది కూడా ఇక్కడ ఉండవచ్చు" అని.
అయితే ఆ అద్భుతమైన గ్రంథాన్ని ప్రస్తుతం గుళ్ళల్లో పురాణ ప్రవచనాలు చేసే వృత్తి కళాకారులు తప్ప ఇతరత్రా పండితులు పెద్దగా పట్టించుకోలేదు. ఈ ప్రవచన కరల్తంతా సాహితీ పరంగామాత్రమే విలువలుండి - భగవద్గీత వంటి వాటిని పక్కన పెట్టిన కవిత్రయ భారతాన్నే పట్టుకు ప్రేలాడటం దురదృష్టం . ఇక ఆధ్యాత్మిక పీఠాలు కానీ, తిరుమల తిరుపతి దేవస్థానం కానీ వ్యాసభారతాన్ని టీకా తాత్పర్యాలతో తెలుగు





ప్రజలకు అందించే ప్రయత్నం చెయ్యకపోవడం కంటే పెద్ద తప్పు ఉండదు.

మహాభారతం వ్రాసింది వ్యాస మహర్షి కాదట-దానిని వినాయకుడి చేత వ్రాయించాడట. అయితే తర్వాత దానిని ప్రచారం చేసిన వైశంపాయనుడు వ్యాసు ని నుంచే అది తెలుసుకున్నాడు. అంతే తప్ప వినాయకుడు వ్రాసిన గ్రంథం చదివానని చెప్పలేదు.

ఇంతకూ వినాయకుడు వ్రాసిన గ్రంథం ఏమైందీ? అసలు వినా-యకుడిచేత ఎందుకు వ్రాయించినట్లు? ఈ ప్రశ్నలు ఎవరూ వేసుకోలేదు.

అలాగే అర్జునుడో. మరో కొందరో విశ్వరూపాన్ని దర్శించారు. అప్పుడు వాలంతా ఎక్కడుండి దర్శించారు? వాళ్ళు విశ్వం లో ఉంటే విశ్వాన్ని చూడటం కుదరదు. బయట ఉంటే వాళ్ళు చూసింది పూర్ తి విశ్వమూ కాదు.

ఇలాం టి ప్రశ్నలు ఎన్నో ఉదయిస్తూ నే ఉంటాయి. ప్రవచనాల్ని 'వృత్తి' గా మార్చుకున్న వారికి అంత తీరిక ఉండదు.

శుక మహర్షి అంతటివాడికి భాగవతం ఒక్కటే తెలుసు. ఈ వృత్ తి కళాకారులకి తెలియనిదే లేదు. అంచేత వాళ్లకి తీరికాఉండదు - దృష్టి ఎలాగూ ఉండదు....

మహాభారతం చదివితే చాలా ప్రయోజనాలు ఉంటాయని చెప్తారు.

'ఆ డాక్టర్ గారి దగ్గరకి వెళ్తే జబ్బులు తగ్గిపోతాయంటే' అర్థం ఆయన ఇచ్చిన మందులు వాడి, ఆహార నియమాలు పాటిస్తే, తగ్గుతా యని అర్థం . అంతే తప్ప ఊరికే ఆయన దగ్గరకు వెళ్లి ఆయనను పలకరించేస్

తేతగ్గుతాయని కాదు.

మహాభారతం చదవటం అన్న మాటనీ అలాగే అర్థం చేసుకోవాలి. భారత దేశంలో విద్యార్థులకి సంస్కృతం రాకుండా చేసిన ప్రభుత్వాలు, ప్రస్తుతం ఆ భాష పేరు కూడా ఇంగ్లీష్ మీడియం లోకి మార్చేసి 'శాన్స్ క్రీట్' అని పిలుస్తూ ఏం వ్రాసినా వ్రాయకున్నా మార్కులు వేసేస్తు న్న ఉపాధ్యాయులు, అదేమని అడగని మేధావులు ఎవరికీ చేతనైన అపకారం వాళ్ళు చేస్తూ నే ఉన్నా రు.

సైన్సు, ఎకనామిక్స్, పొలిటిక్స్ వంటి వాటిలో నిష్ణాతులైన వారు సంస్కృత పండితులు కూడా కాగలిగితే ఈ దేశం ప్రపంచానికే అగ్రస్థానంలో ఉంది ఉండేది.

సరే - విషయానికి వద్దాం . మహాభారతం మొట్టమొదట వ్యాస మహర్షి వ్రాసారు. దానిని వైశంపాయనుడికిఇచ్చారు.ఆ మ హా భా ర తా న్ని జనమేజయుడికి చెప్తూండగా సూత మహర్షి విన్నాడు. అనంతరం శౌనకాది మహా మునులు 'సత్ర యాగం' చేస్తు న్న సమయంలో ఆ కథని వారికి సూతుడు చెప్పినప్పుడు ఎలా చెప్పాడో అలా మనకి అందింది . ఇలాగే ఎందుకు అందాలి? వ్యాసు ని రచనే యధాతథంగా ఎందుకు రాలేదు?

ఇక భగవద్గీత విషయానికి వస్ తేఅర్జునుడు యుద్ధభూమిలో విషాదంలో ఉన్నప్పుడు శ్రీకృష్ణుడు 'గీత'నుబోధించటం జరిగింది . దానిని విన్న సంజయుడు అనంతరం ధృతరాష్ట్రుడికి చెప్పాడు. ఇలా చెప్పినట్టు వైశంపాయనుడు జనమేజయుడికి చెప్పగా - అలా చెప్పాడని సూతుడు శౌనకాది మహామునులకు చెప్పాడు. నాలుగు అంచెలు. ఎందుకిలా చెప్పించాల్సి వచ్చింది? పైగా యుద్ధరంగంలో 18 అధ్యాయాలు పాడుతూ కూర్చున్నాడా? ఎన్నెన్నో సందేహాలు.

ఒకసారి 'భారతా' అని, మరో సారి 'గుడకేశా' అని రకరకాలుగా సంబోధనలు!

అసలు యుద్ధానికి సిద్ధపడి వచ్చిన మహావీరుడు అప్పుడే శత్రువులెవరో తెలుసుకుని బాధపడిపోయి విషాదానికి గురయ్యా డా?అంతకుముందు ఈ ఆలోచనే రాలేదా?

మహాభారతం ప్రవచానకర్తలు చెప్పే కాలక్షేపం కధ కాదు. ఎలాగూ పాటిం చరులే అన్న ధైర్యం తో బాధ్యతారహితంగా చెప్పే నీతి కథ కాదు. 'కృష్ణుణ్ణి పూజించండి' అనిచెప్పటానికి తయారు చేసిన రచన కాదు. అది విజ్ఞాన సర్వస్వం. మహాభారతాన్ని మెదడుతో అర్థం చేసుకోవడం అసంభవం. అనుభూతి స్థాయిలో ఆ అవగాహన ఉండాలి. ధ్యాన స్థితిలో అంతర్నేత్రంతో ఆ భావాన్ని దర్శించాలి.

వేదుడనే ఆయన ధౌమ్యుని శిష్యులలో ఒకడు.

గురువుగార్ని సేవిస్తూ , వారేం చెప్పినా అది యధాతధంగా పాటిస్త ూండేవాడు. ఒక సందర్భం లో వేదుడికి కళ్ళు పోయాయి. అప్పుడు అశ్విని దేవతలను ప్రత్యక్షం చేసుకుని వారి ద్వారా తిరిగి చూపు తెచ్చుకున్న వాడు. తర్వాత ఈ వేదుడి ఆశ్రమం లో ఉత్తం కుడు అనే శిష్యుడు చేరాడు. వేదుడు విద్యాభ్యాస కాలంలో చాలా కష్టాలు పడాల్సివచ్చింది . అందుకే ఆతను తన శిష్యుల్ని ఏ మాత్రం కష్టపెట్టకుం డానే విద్యలు నేర్పి ప్రయోజకుల్ని చేసేవాడు.

ఉత్తం కుడు గురువుగార్ ని మెప్పిస్తూ విద్యలు నేర్చుకున్నాడు. ఇలా వుండగా ఒక నాడు పౌష్యుడు, జనమేజయుడు వచ్చి వేదుడ్ని తమకొక యజ్ఞం చేయించి పెట్టమని ప్రార్థిం చారు.

వేదుడు అందుకు అంగీకరించి బయలు దేరుతూ ఆశ్రమ నిర్వహణ బాధ్యత అంతా ఉత్తంకుడికి అప్పగించాడు. 'నేను లేని సమయంలో ఆ లోటు రాకుండా చూడు' అని చెప్పి మరీ వెళ్ళాడు.

గురువుగారు చెప్పిన పనులు యధాతథంగా చెయ్యడం విధి నిర్వహణ అవుతుంది . బాధ్యత అంటే అది మాత్రమే కాదు. అవసరమై నప్పుడు సరైన నిరయాణ లు తీసుకోవడంకూడా అవసరం. ఉత్తం కుడు బాధ్యతలు కూడా స్వీకరిం చాడన్న మాట.

ఆ సమయంలో గురువుగారి భార్య ఋతుమతి అయ్యింది . ఆమె అవసరాలన్నీ చూసి నెరవేర్చడం ఉత్తం కుడి పని. ఆశ్రమం లో స్త్రీలు వచ్చి ఉత్తం కుడితో చెప్పారు, 'గురుపత్ని ఋతుమతి అయ్యింది . ఇప్పుడు గురువు గారు లేరు కనక ఆయన పనిని నువ్వు నెరవేర్చాలి. ఆమె ఋతుకాలం వృధా పోకూడదుకదా?"

అని. ఉత్తం కుడు అంగీకరిం చ లేదు. 'గురువుగారు నన్ను కూడని పనులు, తప్పుడు పనులు చెయ్యమని ఆదేశిం చలేదు.

'నేను అంగీకరించను' అని తెగేసి చెప్పేశాడు.

గురువుగారు తిరిగి వచ్చాక విషయం తెలుసుకుని చాలా సంతోషించారు. నిజమైన విజ్ఞానం అనేది 'విచక్షణ' చూపిం చటం లోనే కనిపిస్త ుంది . (మహా పండితుడైన భీష్ముడు, నిరంతరం సత్సం గంలో గడిపే ధృతరాష్ట్రుడు ఇక్కడే విఫలమయ్యారు.)

సరే-గురువుగారు సంతోషించి శిష్యుడ్ని మనస్ఫూర్తిగా ఆశీర్వ-దిం చారు.

"నీ కోరికలన్నీ సిద్ధిస్తా యి. నువ్వు వెళ్ళవచ్చు" అన్నా రు.

ఉత్తంకుడెంతో సంతోషిం చాడు.

అయితే వెంటనే వెళ్ళిపోలేదు. గురుదక్షిణ ఏమివ్వమంటారో సెలవియ్యమని అడిగాడు. గురుదక్షిణ ఏమీ ఇవ్వన క్కరలేదని గురువుగారు ఎంత చెప్పినా మరీ మరీ పట్టు పట్టాడతను. చివరికి గురువుగారు , 'నువ్విం తగా పట్టుపడుతున్నా వు కనక, నా భార్య ఏది అడిగితే అదియ్యి' అన్నా రు.

గురుపత్ని పెద్ద పెద్దవేం అడ గలేదు.'పౌష్యుడిభార్యధరించే కుం డలాలు తీసుకురా. అవి ధరించి నేను వ్రతం చేయాల-నుకుం టున్నాను' అంది.

సరేనని బయలుదేరాడు శిష్యుడు.

ఇక్కడ నుం చే అన్ని విం తలు ఉత్తం కుడు బయలుదేరాడు. దారిలో ఒక పెద్ద..... చాలా పెద్ద ఎద్దు. దానిపై కూర్చుని అంతటి భారీ కాయంతో ఉన్న మనిషి కనిపిం చాడు.

అతడు ఉత్తం కుడ్ని పిలిచి, 'ఈ ఎద్దు పురీషం భుజించు' అన్నాడు.

ఉత్తం కుడు అంగీకరిం చలేదు. ఆ పురుషుడు మళ్ళీ అన్నా డు,

'భయపడకు, పూర్వం నీ గురువు కూడా దీన్ని భుజించాడు. నువ్వూ ఆ పని చెయ్యి'.

ఉత్తం కుడు ఈసారి అంగీక రించి,ఆఎద్దుపురీషంభుజించి , మూత్రం కూడా పానం చేశాడు.

ఆ వెంటనే జలం ఉపస్ప శించి , ముం దుకు కదిలాడు. అతడలా బయలుదేరి పౌష్యు డి సభకి వెళ్లి ఆశీర్వదిం చాడు. పౌష్యుడు కూడా ఉత్తం కుడ్ని ఎంతో గౌరవించి , 'నన్నేం చెయ్యమంటావో ఆజ్ఞాపిం చు' అన్నాడు. ఉత్తంకుడు సంతోషించి , 'రాజా! నేను మా గురుపత్ని కోరిక మేరకు నీ భార్య ధరించి న కుం డలాలను కోరటానికి వచ్చాను. అవి నాకు ఇప్పిం చు' అన్నాడు.

'సరే- నా భార్య అంతఃపురం లో ఉంది. ఆమెనే అడిగి తీసుకో' అన్నాడు పౌష్యుడు.

ఉత్తం కుడు అంతఃపురంలో ఎంత వెదికినా ఆమె కనిపిం చ లేదు. తిరిగి వచ్చి పౌష్యుడితో ఆ మాట చెబితే, ఆయన, 'శుచిగా లేనివారికి ఆ మహా పతివ్రత కనిపిం చదు. అయితే నీవంటి మహానుభావుడు శుచిగా లేరని నేను అనలేను. కనక నువ్వే ఆలోచిం

(22 వ పేజీ చూడండి)

# పెళ్ళిచూపులు



ఎలెక్ట్రాన్

సుబ్బు ఉరఫ్ సుబ్రహ్మణ్యం నా పదిమంది స్నేహితుల ముఠాలో ఒకడు. ఇలా చెప్పడంలో మీకు కొంచెం స్వోత్కర్ష కనిపించవచ్చు. అందుకని పదిమంది స్నేహితుల ముఠాలో నేనూ ఒకణ్ణి అని సవినయంగా మనవి చేసుకొంటున్నాను. అతగాడికి స్నేహితుల మాటమీద చాలా నమ్మకం. అందులో నామీద మరీనూ. ఎవరైనా ఓ నలుగురం కలిసి హోటలుకి వెడ్తే తనకి విజయవాడ నల్లకారప్పొడితో ఇడ్లీ కావాలంటాడు. మిగిలినవారు రాజమండ్రి అల్లం పెసరట్టు కావాలంటే తనకీ అదే తెమ్మనమంటాడు. అయితే ఒకరు ఏలూరు మినపట్టు, మరొకరు విశాఖ రవ్వట్టూ, నేను కాకినాడ పూరీ కూర అడిగితే వెంటనే తనకీ పూరీ కూరా తెమ్మంటాడు. ఏదైనా విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోతే వాడు నా అభిప్రాయంతో ఏకీభవించేస్తాడు. నా మాట మీద వాడికంత గురి మరి! మా బృందంలో కొంతమందికి గత రెండేళ్లలోనూ కాస్త అటూ ఇటూగా వివాహాలైపోయాయి. అంటే ఏవో ఉద్యోగాలు చేస్తున్నామనే మీరు గ్రహించాలి. ఎందుకంటే పెద్దపెద్ద ఉద్యోగాలు సంపాదించుకొన్నవారికి స్నేహబంధాలు తరచుగా తక్కువుంటాయి కాబట్టి.

మిగిలిన బ్రహ్మచారుల్లో సుబ్బు ఒకడు. ఉన్నట్టుండి ఓ రోజు సాయంత్రం చల్లబడిన తర్వాత పార్కులో ఓ మూలగా ఉన్న సిమెంట్ కుర్చీ మీద కూర్చుని పిడతకింది పప్పు తింటూ నేనూ, నా శ్రీమతి ఏవో కబుర్లు చెప్పుకొంటూ కూర్చున్నాం. అది వాస్తవానికి నగరపాలక సంఘం నిర్లక్ష్యం కారణంగా చెట్లన్నీ ఎండిపోయిన



పార్కు. అందుకని మా బృందం దానికి ఎండినా పార్కు అని ముద్దుపేరు పెట్టడం జరిగింది. అంతేకాని అది ఏ ఇటలీ అమ్మడి పేరో కాదు. ఉన్నట్టుండి సుబ్బు అరడజను పచ్చిమిరపకాయ బజ్జీలతో వచ్చి, ఇద్దరికీ చెరో రెండూ అందించి నాపక్కన కూర్చున్నాడు.

"ఇవి తూర్పుగేటు బజ్జీల బండివాడివి. పొట్ట చీల్చి సన్నటి ఉల్లిపాయముక్కలు కూరి, మసాలాజల్లి, నిమ్మరసం పిండి యిచ్చిన బజ్జీలు. చాలా బావుంటాయి మరి. తిన్నతర్వాత కారంగా ఉంటే చెప్పు, వెళ్ళి కోలా డ్రింకులు తీసుకొస్తా!" అన్నాడు సుబ్బు.

"కారంగా లేకపోతే తీసుకురావా మరి?"అన్నాను.

"నిక్షేపంగా తీసుకొస్తాను!"లేవబోతూ అన్నాడు సుబ్బు.

"సరదాకన్నాను, కూర్చో. ఏమిటీ సంగతి?" అన్నాను.

"రేపు పెళ్ళిచూపులకని పల్లంకూరు వెడ్తున్నాను. నువ్వూ చేల్లీ నాతో తప్పకరావాలి మరి. అందుకనే సంగతి చెప్పడానికి పరుగున వచ్చాను."

"సుబ్బూ! నామీదనున్న అభిమానానికి అభివందనలు. కానీ ఇది పూరీ కూరా లేదా రవ్వట్టుల ఎంపిక కాదు. ఇంతకంటే వివరించి చెప్పవలసిన అవసరం లేదనే అనుకొంటాను. నీ తల్లిదండ్రుల్నీ, నీ అక్కా,బావల్నీ తీసుకొనిపో. ఆడపడుచు అర్థముగుడంటారు. సర్వసాధారణంగా పిల్లవాడి అభిరుచుల్ని ఓ పక్కకి నెట్టివేస్తూ, సంప్రదాయాల విచారణ, ఇచ్చి పుచ్చుకోవడాలు వగైరా తల్లిదండ్రుల, ఏకోదరిల నిర్ణయాలని ప్రభావితం చేస్తాయి. మేము నీ కూడా వస్తే, నా అభిప్రాయంకోసం నన్నుచూపులతో చంపేస్తావు. మన గుంపంతా ప్రేమించ సాహసించలేని గుంపు. పిల్లని చూసిన తర్వాత నచ్చితే అక్కడే బయట పడిపోకు. యింటికి తిరిగొచ్చిన తర్వాత నీ తల్లిదండ్రులకు ఆ సంగతి చెప్పి ఊరుకో. ఆ తర్వాత అంతా దైవాధీనం అనబడే ఘటన. ఇదే తర్కం ఆడపిల్లకి కూడా వర్తిస్తుంది. అందుచేత అట్నించీకూడా అంగీకార లేదా తిరస్కార సమాచారం రావొచ్చు. ఇది చాలా సున్నితమైన విషయం. పెళ్ళిచూపుల సందర్భంలో స్నేహితుల్ని ఇలా కూడా తీసుకుపోవడం తగని పని," అన్నాను నేను.

"అలా కాదురా! నాకు నచ్చిన లేదా నచ్చని విషయం నీతో చెబ్తాను. ఆ విషయం నువ్వు మా అమ్మానాన్నలకి చెప్పు. మా అమ్మానాన్నలకి నువ్వేమీ కొత్తకాదు. నా తరపున వకాల్తా పుచ్చుకొని, చనువు తీసుకొని మా అమ్మానాన్నలకి నా యిష్టాయిష్టాలని తర్కబద్ధంగా చెప్పగల నైపుణ్యం నీకుంది. దాంతో కట్నకానుకల విషయమై మా అమ్మానాన్నలు అంతగా పట్టించుకోపోవచ్చు. లేదా అమ్మాయి నాకు నచ్చకపోయినా నా మెడలువంచి భావోద్రేకపు బెదిరింపులు చేసి ఒప్పించేస్తారు. దీనికై నువ్వు కూడా ఆ అమ్మాయిని చూడవలసిన అగత్యం ఉంది. ప్లీజ్ రా!"

"అన్నయ్యగారంతగా అడుగుతోంటే కాదనక మీరు వెళ్ళండి. రేపు పెళ్లిళుపుల ముహూర్తాలు చాలా ఉన్నాయట. నేనూ ఈ ఊళ్లోనే ఉన్న మా అక్కయ్యగారింటికి వెడ్తాను. రావటల్లేదని చాలారోజుల్నించీ గోలపెడ్తోంది!" అంది నా శ్రీమతి.

ఆ మర్నాడు సుబ్బు ఓ సిక్స్ సీటర్ వ్యాన్ లో నన్ను ఎక్కించుకొని తన తల్లిదండ్రులు, అక్కాబావలతో సహా 150 కిలోమీటర్లదూరంలో ఉన్న పల్లంకూరు తీసుకుపోయాడు. పాతకాలపు మండువాలోగిలి. ఒక పెద్దాయన తను పెళ్లికూతురికి మేనమామ అని పరిచయం చేసుకొని, స్వాగతం పలికి అందర్నీ మండువా పక్కన కుడి వసారాలో ఉన్న కుర్చీలలో ఆసీనుల్ని చేశాడు. ఒక పదేళ్ళ పాప వచ్చి అందరికీ మంచినీళ్లందించింది.

"నా మేనకోడలు నాలుగురోజుల క్రితమే ఇక్కడికి వచ్చింది. అమ్మాయి తల్లిదండ్రులు ఈ ఉదయం కారులో బయలుదేరారు. కానీ మధ్య దారిలో ఎటూ కాని ప్రదేశంలో కారులో ఏదో సమస్య వచ్చిందనీ, రావడం చాలా ఆలస్యమౌతుందని, శుభగడియలు దాటకమునుపే తమ కూతుర్ని చూపించేయమని నా బావగారు ఫోన్ చేశారు. పిల్లవాడు మాకు నచ్చితే చాలు వాళ్ళకీ నచ్చినట్లే నని కూడా చెప్పారు."

అన్నాడు.
"మీబావగారు నాకు రెండురోజుల క్రితమే ఫోన్ చేసి, 'పిల్లని పల్లంకూరులో ఉన్న మా బావగారింట్లో చూపించడం జరుగుతుంది. ఆ ఊరు మీకు దగ్గరగా ఉంటుంద'ని చెప్పారు," అన్నాడు సుబ్బు తండ్రి.
సుబ్బుతల్లి "ఇదీ మరొకందుకు మంచిదే అయింది. యిటువంటి మండువా లోగిలి చూసి చాలా కాలమైంది. సంప్రదాయబద్ధంగా, చూడ ముచ్చటగా ఉంది," అంది.
పాప మరో అయిదు నిముషాల్లో వచ్చి అందరికీ తలో స్టీలు పళ్ళెం అందించింది. ప్రతి పళ్ళెంలోనూ రెండేసి చక్కిలాలూ, రెండు అమితాబ్ బచ్చన్ దండోరావేసిన గుడ్ డే బిస్కట్లూ, ఒక మైసూరుపాకం ముక్కా, ఉన్నాయి. సుబ్బుతల్లి అడ్డంగా బుర్ర ఊపింది.
"కతికితే అతకదన్నభయం వద్దండీ. మీరు ఏమీ తీసుకోకపోతే మా ఆతిథ్యం వెలితిగా ఉంటుంది. మా అక్కయ్య నన్ను చీవాట్లు వేస్తుంది. అందునా ఇవి స్వయానా మా ఆవిడ గేదెనెయ్యితో చేసినవి. తీసుకోండి. పర్వాలేదు-!"అన్నాడు వినయంగా.

నాకేం ఒరిగిందని ముందుగా నేను మైసూర్ పాక్ ముక్క అందుకొన్నాను. అందరూ అదేపని చేశారు. నోట్లో వేసుకోగానే వెన్నముద్దలా కరిగిపోయింది. మొహమాటం లేకుండా మరోటి అడిగేద్దామనుకున్నంత మధురంగా ఉంది. సభ్యత అడ్డురావడంతో ఆ మాట నోరుదాటి బయటకి రాలేదు. ఫలహారాలైన తర్వాత, పసలపూడి నూలు నేత చీరలో వయ్యారంగా నడుచుకొంటూ వంటగది వసారాలోంచి కాఫీకప్పుల్ని ట్రేలో పెట్టుకొని సుబ్బు చూడాల్సిన అమ్మాయి మేము కూర్చున్న వసారాలోకి మలుపు తిరుగుతోంది. పక్కనే కూర్చున్న సుబ్బు నా చెయ్యి మీద గోకసాగాడు తనకి చాలా నచ్చేసినట్లుగా. నేనూ వాడి చేతి మీద బాగుందన్నట్టుగా మెల్లగా తట్టాను. అందరికీ కాఫీలందిస్తూ ఆమె నా మొహంలోకి చూసింది. ఇబ్బందిగా దృష్టి మరోవైపు మళ్లించి, అసౌకర్యంగా కుర్చీలో అటూ ఇటూ కదలసాగాను. ఆమె పోయి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది. పాప పక్కనే నిల్చుంది. పిల్ల మేనమామా, ఆయన భార్యా పిల్లపక్కన కుర్చీల్లో కూర్చున్నారు. ఏవో నాలుగైదు ప్రశ్నల్ని సుబ్బు తల్లిదండ్రులడగడం, ఆమె సమాధానాలు సిగ్గుపడ్తూనే చెప్పడం జరిగింది. ఆధునికమైన ఓ పద్ధతి అనుసారం పిల్లనీ, మా సుబ్బుగాణ్ణీ ఓ గదిలోకి వెళ్ళి మాట్లాడుకోమన్నారు. సరే ఓ పావుగంట ఆ గదిలో ఏం మాట్లాడుకున్నారో తెలియదుకాని, సుబ్బు వేలాడిన మొహంతో పైకి వచ్చాడు. యిరుపక్షాలూ నిర్ణయాలు త్వరలోనే తెలియజేస్తామని ఒక మాట చెప్పుకొన్న తర్వాత, మేము బయలుదేరి మా ఊరు తిరిగి వచ్చేసరికి పది దాటింది. దారిలో సుబ్బు నాతో ఏమీ మాట్లాడక మౌనంగా కూర్చున్నాడు. నన్ను మాయింటి గుమ్మం దగ్గర దింపేస్తూ, ఆ మర్నాడు సాయంత్రం నన్ను ఒంటరిగా ఎండినా పార్క్ కి రమ్మన్నాడు.
వాడు అడిగిన ప్రకారమే ఆ మర్నాడు ఒంటరిగా ఎండినా పార్క్ కి పోయాను. అప్పటికే నా కోసం వాడు ధుమధుమలాడుతూ ఎదురు చూస్తున్నాడు.
"ఏంటీ వాలకం అలా ఉంది? పిల్లకి నీ ఉద్యోగం నచ్చలేదా?" అన్నాను, ఎందుకంటే సుబ్బు అందగాడే. అందం కారణంగా సుబ్బుని తిరస్కరించడానికి అవకాశం లేదు.
"నువ్వు నా స్నేహితుడవని చెప్పాను. నీలాంటి సంస్కారహీనుడితో, పిరికిపందతో స్నేహం నచ్చలేదనీ, తత్కారణంగా నేనూ నచ్చలేదని ఢంకా బద్దలుకొట్టి మొహం మీదే చెప్పేసింది."
"ఒరేయ్ సుబ్బూ, ఆ పిల్లని నా తల్లిదండ్రులూ, అక్కాబావాలూ, నేనూ చూశాం. పావుగంట డేటింగ్ లో ఒకరికొకరు నచ్చామని ఒంటరిగా మాట్లాడుకున్నప్పుడు చెప్పుకొన్నాం. తీయని కలలుకంటూ తిరిగి ఇంటికి వచ్చాను. నా నిర్ణయం తల్లిదండ్రులకు చెప్పాను. తదుపరి కొనసాగింపు చర్యల్లో అమ్మానాన్నలకి నే చేస్తున్న నాబోడి ఉద్యోగం చాలా ఎక్కువనీ, అందుకు వారివ్వగలిగిన కట్నం తక్కువనీ మెలిక పెట్టడంతో సంబంధం బెడిసికొట్టింది. ఆ పిల్లని

నేను వెంటనే గుర్తుపట్టి, ఆమె మేనమామగారింట్లో మనం ఉన్నంతసేపూ సన్నాసి మొహంవేసుకొని ఎంత అవమాన భారంతో కూర్చున్నానో నీకు తెలియదు!" అన్నాను.
సుబ్బు తేరుకొని అన్నాడు."పిల్ల తల్లిదండ్రుల కారు చెడిపోవడం మంచిదే అయింది. లేకపోతే వాళ్ళు నిన్ను చూడగానే మనందర్నీ మంచినీళ్లు కూడా యివ్వకుండా పంపించేసే వారు. రెండోది-ఒకవేళ నువ్వు రాకుండా ఉంటే సంబంధం కుదిరేది, ఎందుకంటే మా నాన్నగారు పట్టూవిడుపుల సంగతి తెలిసిన విజ్ఞుడు, అయితే సంబంధం కుదిరి పెళ్లయిపోయిన తర్వాత, నువ్వు నా స్నేహితుడవని తెలిసిన తర్వాత మన స్నేహబంధం తెగిపోయేది. నీ భార్యను తీసుకుపోకపోవడం కూడా మంచిదే అయింది. లేకపోతే నీ భార్యకి మీ కుటుంబమంటే అలుసుభావం కలిగేది. పోనీలే అన్నివిధాలా మంచిదే అయింది."
సుబ్బు నన్ను మనఃస్ఫూర్తిగా క్షమించేశాడని వేరే చెప్పాలా? అయితే ఏతావాతా తేలిన నీతి ఏమిటంటే పెళ్ళిచూపులకి వెళ్ళేటప్పుడు స్నేహితులను చస్తే కూడా తీసుకు వెళ్ళకూడదు!

****

హనమకొండ
21.12.2022

---

# మహా భారతం - మన జీవితం

(18 వ పేజీ తరువాయి)

చుకోవాలి' అన్నాడు.
అప్పుడు జ్ఞాపకం వచ్చింది
ఉత్తం కుడికి 'తాను ఎద్దు పురీ
షం మూత్రం స్వీకరించి న తర్వాత తొందరలో నిలబడి ఆచమనం చేశాడు. అది సరి కాదు. కనక తనకి శుచి లేని దోషం అంటింది .
ఆచమనం అంటే స్థూల, సూక్ష్మ, కారణ దేహాలు మూడూ శుద్ధి చేసుకోవటం అని అర్థం . అప్పుడు మనసు పూర్తిగా దానిపై నే లగ్నం కావాలి. దృష్టి మరొక చోట ఉండి చేసే ఆచమనం వల్ల ఫలితం ఉండదు. కనుక స్థిమితంగా కూర్చుని ఆచమనం చెయ్యా లి. లేదా చేసినా చెయ్యకపోయినా ఒకటే.
ఉత్తం కుడు శాస్త్రం తెలిసిన వాడే కనక ..... వెంటనే కూర్చుని శ్రద్ధగా ఆచమనం చేశాడు.
మొదట మొహం, కాళ్ళూ, చేతులూ కడుక్కుని, కూర్చు ని, నురగ లేని నీటితో మూడుసార్లు ఆచమనం చేసి, పెదవులు రెండుసార్లు తడిచేతితో తుడిచి, ఇంద్రియాల్నీ తడిచేతితో తుడుచుకున్నాడు.
ఇదీ ఆచమనం చేయటమంటే. 'కేశవాయ స్వాహా' అని నీరు తీసుకునే లోపునే ఎవరో తరుముకొస్తున్నట్టు పరిగెత్తేపురోహితులు చెప్పేది కాదు.

(ఇంకా వుంది)

# తం సూర్యమ్ ప్రణమామ్యహావమ్



కొత్త రామానందం

నమః సవిత్రే జగదేక చక్షుషే జగ-
త్ప్రసూత స్థితి నాశహేతవే
త్రయీ మయాయ
త్రిగుణాత్మధారిణే విరంచి
నారాయణ శంకరాత్మనే

ఆయన జగత్తే చక్షువుగా అంటే కన్నుగా కలవాడు. లేదా జగత్తుకంతటికీ ఆయనే చక్షువు. జగత్తు పుట్టుక, పోషణ, నాశనము ఆయన వల్లనే జరుగుతున్నాయి. ఋగ్యజుస్సామవేదాలలో నిండి ఉన్నదాయనే. త్రిగుణ్మాధారుణుడాయనే. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులాయనే, అటువంటి సూర్య భగవానునికి నమస్కారం.

ఒక సూర్యుడు సమస్త జీవులకు.... అన్నట్లు సమస్త ప్రపంచానికి ఒకే సూర్యుడు. భిన్న భిన్న దేశాలకు, భిన్న భిన్న జాతులకు, భిన్న భిన్న మతాలకు, విభిన్నమైన దేవుళ్ళు ఉండవచ్చు. కానీ అందరూ ముక్తకంఠంతో దేవుడిగా భావించిన ఏకైక దైవం సూర్యభగవానుడే. ఆయన అగోచరుడు కాదు. ప్రత్యక్షదేవత. ప్రాతఃకాలాన ఆయన తన ఉషా కిరణాలతో మనల్ని అలరించినా, మిట్టమధ్యాహ్న తాపంతో తపింపజేసినా మొత్తం మీద మనుగడకు కారణభూతుడైన చల్లని దేవుడు సూర్యుడు.

ముక్తిని పొందటమే మన భారతీయుల జీవిత పరమార్థం. ఆ ముక్తికి మొదటి మెట్టు ఎండలు. "పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః" అని ఆదిత్య హృదయం.. వాల్మీకి రామాయణం. సూర్యుడు తన కిరణాలతో ఎండకాసి తపింపజేస్తాడు. భూమి నుంచి గ్రహించిన నీటిని వెయ్యి రెట్లుగా చేసి భూమిపై వర్షం కురిపిస్తాడు. ఇలా వర్షం కురిసి పంటలు పండటానికి, ప్రజలు సుఖంగా బ్రతకడానికి తగిన ఆహారాన్ని ప్రసాదించే సూర్యుడు మన అందరకు ప్రత్యక్ష దైవం.

పుట్టించినవాడు పెట్టకపోడనట్లు సమస్త జీవులకు సూర్యుడే అన్నదాత. సూర్యరశ్మిని వాడుకొని మొక్కలు పిండి పదార్థాన్ని తయారుచేస్తాయి. తాము పెరుగుతాయి. ఆ మొక్కలను తిని కొన్ని రకాల జంతువులు బ్రతుకుతాయి. మొక్కలను, జంతువులను తిని మరికొన్ని ప్రాణులు మనుగడ సాగిస్తాయి. వీటన్నింటిని తిని మనిషి బ్రతుకుతాడు. సూర్యుడు లేకుంటే తిండి లేదు. సూర్యుడి వలనే చెట్లు పెరుగుతాయి. చెట్ల వల్ల బొగ్గు పుడుతుంది. చెట్ల వల్ల చమురు ఉత్పత్తి అవుతుంది. ఆయన వలనే గాలి పుడుతుంది. కదులుతుంది. సూర్యుడు వలనే వర్షాలు నీరూ అందుతాయి. వీటన్నింటి ఆధారంగా విద్యుత్తు తయారవుతుంది. ఆయన వెలుగును వాడుకుని సౌర శక్తి పుడుతుంది. ఇన్ని ఇంధనాలకు ఆధారం సూర్యుడే.

ఈ జగత్తు అంతటికీ సూర్యుడే ఆత్మ, కాంతి, శక్తిని ప్రసాదించే

కాలచక్ర నిర్వహణ చేస్తున్న సర్వ-దేవతామయమైన సూర్య భగవానుడు. ఈ చరాచర ప్రకృతికి అందులోని జీవరాసులకు, చైతన్యాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష నారాయణుడు. సూర్యుడు లేని లోకాన్ని ఊహించడం కష్టం. నమస్కార ప్రియమైన భాస్కరుడు ఐశ్వర్య ప్రదాత మాత్రమే కాదు ఆపదలను నివారించేవాడు. అందుకే ఆయన ఆయురారోగ్య ప్రదాతగా కీర్తి పొందాడు. ''ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్, శ్రియ మిచ్ఛేత్ హుతాశన'' అన్నారు. సూర్యుడి వల్ల ఆరోగ్యం, అగ్నిదేవుడి వల్ల భాగ్యం సిద్ధిస్తాయని అర్థం. కాంతికి, ఉష్ణతకి, శక్తికి కేంద్ర స్థానమయిన సౌర చైతన్యం. ఈ విశ్వమంతా నిండి ఉంది. సౌరశక్తి చరాచర జీవులన్నింటికి జీవనాధారమన్నది శాస్త్ర విజ్ఞానం. ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని, సూర్యుడి వల్లనే జీవజాలమంతా ఆరోగ్యం పొందుతుంది. సూర్యుడి చేత ఎండకిరణాలు శరీరాన్ని తాకితే తేజస్సు పెరుగుతుందని ఆరోగ్యం చెబుతుంది. అందుకోసమే ఆదిత్యహృదయం పఠించడం, సంధ్యావందనం ఆ చ రి ం చ డ ం , సూర్యనమస్కారాలను చేయడం, అర్ఘ్య ప్రధానం ఇవ్వడంలాంటివి సూర్యుడి ఎదురుగా నిలబడి చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. విదేశీయులు సైతం సూర్య స్నానం (సన్ బాత్) పేరుతో నీరెండలో నిలబడడం ఆంతర్యం ఇదే.

''సప్త యుంజంతి రథమేక చక్రం ఏకో అశ్వోవహతి సప్తనామా ।
త్రినాభి చక్రనుజర మన్వరం యే నామా విశ్వా భువనాని తస్థు॥

ఏడు కిరణాలు (శుషమ్నము, హరికేశము, విశ్వకర్మము, విశ్వవ్యచము, సంపద్వసుము, ఆర్వాగ్వాసుము, సర్వాడ్వసుము) ఒకే విధంగా కలిగిన రథచక్రం సూర్యునిది. స్వాధీనమైన సప్త మయుఖాలు కలిగి, మూడు నాభులు కలిగి వినాశంకాని కాలచక్రాన్ని ధరించి సమస్త లోకాలను పాలిస్తున్నాడు. సూర్య కిరణాల ప్రభావం రక్త, శ్వాస, జీర్ణ వ్యవస్థలపైన పడుతుంది. ఈ కిరణాల్లోని సప్త వర్ణాలు అనేక దీర్ఘ వ్యాధులను సైతం ఉపశమింపజేస్తాయి. సూర్యదేవుని నీలవర్ణ కిరణాలు నాభిపైన పడేలా కూర్చుంటే శరీరంలోని రుగ్మతలన్నీ పటాపంచలై పోతాయంటారు. సూర్యుడు ఔషధ రూపుడు. జలుబు, దగ్గు, ఆస్తమా, న్యూమోనియా, కుష్టు, బొల్లి వంటి వ్యాధులు సూర్యుడు వల్ల తొలగిపోతాయి అని వైద్య నిపుణులు పరిశోధించి ప్రకటించారు. సూర్యుడిలో ఉన్నంత రోగ నిరోధక శక్తి ప్రపంచంలో మరి ఏ వస్తువులోనూ లేదంటున్నారు.

సకల జగత్తును ప్రేరేపింపువాడు కనుక 'సూర్యుడు' అని అన్నారు. 'సుఞ' అనే ధాతువు నుండి 'సూర్యుడు' అని పేరు ఏర్పడినట్లు చెప్పబడుతుంది. 'సుఞ' అంటే ప్రేరణ అని అర్థం. సూర్యుడు త్రిమూర్తుల ఏక రూపమని సర్వ భూతాలు ఆయనవల్లే ఏర్పడ్డాయనీ, సూర్యుడు పరబ్రహ్మమని (నమస్తే ఆదిత్య త్వమేవ చందోసి) సూర్యోపనిషత్తు తెలిపింది. వేద కాలం నుండే సూర్యారాధన ఉంది. వేదాల్లోని సౌర సూక్తాలు, ఆదిత్య హృదయం, గాయత్రి మంత్రం మొదలైనవి ఈ విషయాన్ని ధృవీకరిస్తూ ఉన్నాయి. సూర్యుడు నవగ్రహాల్లో ప్రథముడే కాదు ప్రధానం కూడా. ఆయన 12 రాశుల్లో సంచరిస్తూ జీవకోటికి శుభాశుభ ఫలితాలు కలిగిస్తాడు. వేద విహితమైన గాయత్రి మంత్రం, రుగ్వేదంలోని మహాసౌరం పేరిట రుక్కులు, వాల్మీకి రామాయణంలో ఆదిత్య హృదయం, భారత భాగవతాల్లోని

సూర్య స్తుతులు ఇవన్నీ సూర్యుడు గొప్పతనాన్ని, మహిమలను చాటుతున్నాయి. అదితి కశ్యప మహర్షుల కుమారుడు సూర్య భగవానుడు. కశ్యపునికి అదితి, దితి అంటూ ఇద్దరు భార్యలు. అదితికి జన్మించినవారు దేవతలు కాగా, దితికి జన్మించినవారు రాక్షసులు. ప్రారంభం నుంచే దేవతలకు, రాక్షసులకు మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా హావిర్భాగాలను దేవతలకు దక్కనీయకుండా రాక్షసులే అపహరిస్తూ ఉండేవారు. ఫలితంగా దేవతలు తీవ్రమైన వేదనకు గురయ్యారు. ఈ స్థితిలో తన కుమారుల కోసం అదితి సూర్యభగవానుని ప్రార్థించింది. సూర్యుడే ప్రత్యక్షమై ఏదైనా వరాన్ని కోరుకోమని చెప్పగా అదితి దేవతల బాధలను గురించి వివరించింది. సూర్య భగవానుడు తన గర్భంలో జన్మించాలని, దేవతలను రక్షించాలని కోరింది. అందుకు సంతోషించిన సూర్య భగవానుడు తన తేజస్సును అదితి గర్భంలో ప్రవేశపెట్టాడు. వేయి సూర్యకాంతులతో ఓ బాలుడు ఉదయించాడు. ఆ బాలుడే సూర్య భగవానుడు. ఆయన ఆదిత్యుడు, దివాకరుడు, ప్రభాకరుడు, మార్తాండుడు, రవి, ధాత, అర్యమా, మిత్ర, వరుణ, ఇంద్ర, వివస్వాన, పుషా, తష్ట్వ, విష్ణు అనే పేర్లతో పిలవబడుతూ నెలకు ఒక రూపాన్ని ధరిస్తూ ఈ చరాచర జగత్తును రక్షిస్తూ... జీవరాశులకు చైతన్యాన్ని ప్రసాదిస్తున్నాడు. సూర్యభగవానునికి సంజ్ఞాదేవి, ఛాయాదేవి అనే భార్యలున్నారు. అలాగే 'ఉషా పద్మిని ఛాయా సమేతంగా' సూర్యుని పేర్కొనడం జరుగుతుంటుంది. సంజ్ఞాదేవి విశ్వకర్మ కుమార్తె. విశ్వకర్మ తన కుమార్తె సంజ్ఞాదేవిని సూర్యునికి ఇచ్చి వివాహం చేశాడు. ఆమె బహు సుకుమారురాలు. వీరికి వైవస్వతుడు, యముడు అనే ఇరువురు కుమారులు. యమున అనే కూతురు కలిగారు. క్రమంగా సూర్యుడి వేడి ఎక్కువ అవుతూ వచ్చింది. సంజ్ఞ అంతటి తాపాన్ని భరించలేకపోయింది. తన నీడ తనలానే ఉండటం చూసి నీడకు ప్రాణం పోసి 'ఛాయా' అని పేరు పెట్టి తన బదులు తన భర్తతో కాపురం చేయమని పంపించింది. నా బిడ్డలను నీ బిడ్డలుగా చూసుకోమంది. సంజ్ఞ పుట్టింటికి వెళ్ళింది. చాలాకాలం గడిచింది. అల్లుడు ఎన్నాళ్ళైనా వచ్చి పిల్లను తీసుకువెళ్లకపోవడం చూసి విశ్వకర్మ కుమార్తెను మందలించాడు. గత్యంతరం లేక సంజ్ఞ మళ్లీ భర్త వద్దకు బయలుదేరింది. కానీ మళ్లీ భర్త తీవ్రత గుర్తొచ్చి, భయపడి ఒక ఆడగుర్రంగా మారి తపస్సు చేసుకుంటూ ఉండిపోయింది. సూర్యుడికి, ఛాయకూ సావర్ణి, శని అనే ఇద్దరు కుమారులు, తపతి అనే కూతురు కలిగారు. తనకు సంతానం కలిగినప్పటినుంచి ఛాయ మనసు మారిపోయి సంజ్ఞ సంతానాన్ని సవతి పిల్లలుగా చూడసాగింది. కొన్నాళ్ళకు సూర్యుడికి అసలు నిజం తెలిసింది. సంజ్ఞను వెతుక్కుంటూ వెళ్లి ఆమె ఉన్న అడవికి చేరుకున్నాడు. తాను కూడా గుర్రం రూపం ధరించాడు. వారికి కలిగిన బిడ్డలే అశ్వినీ దేవతలు. సూర్యుడు అంతర్థానంతో లోకాలు తల్లడిల్లాయి. తిరిగి సూర్యుడు తన స్వస్థానానికి వెళ్లక తప్పలేదు. ఈ లోపున విశ్వకర్మకు కూడా అసలు సంగతి తెలిసింది. సూర్యుడు వేడి తగ్గించడానికి ఆయనను సాన పట్టాడు. సూర్యుని వేడిని తగ్గించాడు. సాన పడుతుండగా రాలిన చూర్ణంతో వివిధ దేవతలకు ఆయుధాలు తయారు చేసి ఇచ్చాడు. ఆ

చూర్ణంతో శ్రీమహావిష్ణువుకు సుదర్శన చక్రాన్ని, పరమ శివునకు శూలాన్ని, బ్రహ్మదేవునకు విమానాన్ని, సుబ్రహ్మణ్యస్వామికి శక్తి, పాశములను, యమధర్మరాజుకు దండాన్ని తయారుచేసి ఇచ్చాడు.

సూర్యుని యొక్క సంతానం అందరూ ప్రాముఖ్యతను సంపాదించుకున్న వారే. సూర్యుని కుమారులలో వైవస్వతుడు ఏడవ మనువు. యమధర్మరాజు నరకలోక అధిపతిగా పాపులకు శిక్షలను అమలు చేస్తూ సకల లోకాలకు రక్షిస్తున్నాడు. కుమార్తె యమున జీవనదిగా పేరుపొందింది. సావర్ణుడు ఎనిమిదవ మనువు అయ్యేందుకు తపస్సు చేశాడు. శని నవగ్రహాలలో ఒకనిగా, అత్యంత ప్రభావితునిగా పేరుపొందాడు. తపతి సంవర్ణుడు అనే రాజును వివాహం చేసుకుని భారతీయులకు మార్గదర్శకురాలయ్యింది. అశ్విని కుమారులు దేవతలకు వైద్యులయ్యారు.

రవి దక్షిణదిశ నుండి ఉత్తర దిశకు ప్రయాణం ప్రారంభించే పర్వదినం రథ సప్తమి.మాఘ మాసంలో శుక్లపక్ష సప్తమినాడు ఈ పర్వదినం వస్తుంది. అది కర్మసాక్షి అయిన సూర్య భగవానుడు జన్మించిన పుణ్యతిథి. ఆ రోజును జయంతి సప్తమిగా కూడా పిలుస్తారు. జయంతి సప్తమి అంటే విజయసప్తమి అని అర్థం. ఆరోజు ప్రారంభించిన పనులన్నీ జయప్రథంగా జరుగుతాయని నమ్మకం. సూర్యుడిని ఆరాధిస్తే ఎన్నో శుభాలు జరుగుతాయని పురాణాలు వర్ణించాయి. స్త్రీలు అదృష్టం, సౌభాగ్యం, ఐశ్వర్యం, సౌందర్యం, తమ సొంతం చేసుకోవాలని తపన పడి రథసప్తమి నాడు ఉపవాసం ఉండి సూర్యదేవుడిని ఆరాధిస్తారు.

రథసప్తమి నాడు ఏం చేయాలి?:

1. రథసప్తమికి ముందు రోజున అంటే షష్టి నాడు స్నానం చేసి సూర్యభగవానుని ఆరాధించాలి. నూనె కలవని పదార్థాలతో పగలు భోజనం చేయాలి. రాత్రి ఉపవాసం ఉండి నేలమీద పడుకోవాలి.

2. సప్తమినాడు ఉదయాన్నే (అరుణోదయంతోనే) స్నానంచేస్తే ఏడు జన్మల లోని పాపాలు అంతరిస్తాయి. స్నానానికి ముందు ప్రమిదలో దీపం వెలిగించి దానిని నెత్తి మీద పెట్టుకొని, సూర్యుని ధ్యానించి దీపాన్ని నీళ్లలో వదిలి స్నానం చేయాలి.

3. స్నానం చేసేటప్పుడు ఏడు జిల్లేడు ఆకులతో (అర్క పత్రాలు), రేగు పళ్ళు పెట్టి తలమీద భుజాలమీద పెట్టుకొని స్నానం చేయాలి. సూర్యునికి అర్ఘ్యమిచ్చి ధ్యానం చేయాలి. పితృ తర్పణం చేసి చిమ్మిలిని దానం చేయాలి.

4. స్నానానంతరం తులసి కోట వద్ద ఆవు గోమయంతో శుద్ధి చేయాలి. పసుపు కుంకుమలతో అలంకరించిన ముగ్గు వేసి గొబ్బి పిడకలను కుంపటిగా అమర్చాలి. సూర్య భగవాన్‌కి ఎదురుగా పిడకలను అంటించి దానిపై ఆవుపాలు చెరకు ముక్కలతో బియ్యపు పాయసం వండుతారు. అట్టి పాయసాన్ని ఆదిత్యునికి నివేదన చేయుటకు రెండు చిక్కుడు కాయలతో, పుల్లలతో సూర్యరథం తయారుచేసి దానిమీద చిక్కుడు ఆకు అమర్చి అందులో వేడి పాయసం ఉంచి సూర్యుడికి నివేదిస్తారు. దానికి ముందు పదిహేను చిక్కుడు ఆకులను ఉంచి వాటిలో వండిన పాయసాన్ని పెట్టాలి. వీటిలో ఐదు ఆకులు సూర్య భగవానునికి, అయిదు ఆకులు అగ్ని దేవునికి మరియు ఐదు ఆకులు తులసిమాతకు నివేదన చేయాలి.

5. రథసప్తమినాడు ఆదిత్య హృదయం మరియు సూర్య స్తో-

త్రాలు పారాయణం చేయాలి. ఇలా పారాయణం చేస్తే వారికి సకల శుభాలు లభిస్తాయి. ఆదిత్యుని త్రిపురుష మూర్తిగా భావన చేస్తూ పూజించాలి.
బ్రహ్మ స్వరూప ముదయే మధ్యాహ్నేతు మహేశ్వరం!
సాయంధ్యాయేత్ సదావిష్ణుం త్రిమూర్తంచ దివాకరం!!
సూర్యుడు ఉదయం బ్రహ్మ స్వరూపుడు, మధ్యాహ్నం శివ స్వరూపుడు, సాయంకాలం విష్ణుస్వరూపుడు. అందుకే సూర్యుడు త్రిపురుషమూర్తి. అలాగే సూర్యుడు ఋగ్వేద స్వరూపుడు, మధ్యాహ్నం యజుర్వేద స్వరూపుడు, సాయంకాలం సామవేద స్వరూపుడు. కనుక సూర్యుడు త్రివేద మయుడు అని పురాణాలు వర్ణించాయి.
6. వేడి పాయసాన్ని చిక్కుడు ఆకుల మీద చల్లార్చడం చేత ఆకులోని పసరు పాయసంలోనికి చేరి రసాయనక మార్పు కలిగి ఆ నైవేద్యం సేవనం ఆరోగ్యకరమని చెబుతారు.
7. సూర్య ప్రసాదాన్ని చిక్కుడు ఆకులలో పెట్టి అందరికీ పంచి పెడతారు. బియ్యాన్ని తమకు తోచిన దక్షిణతో కలిపి దానం చేయడం శ్రేష్టం.
9రథసప్తమి వ్రతమాచరించినవారు సూర్యునికి నివేదించిన ప్రసాదాన్ని మాత్రమే భుజించి రాత్రి జాగారం చేయాలి. మర్నాడు ఉదయంస్నానమాచరించిసూర్య మంత్రం పఠిస్తూ ఆర్ఘ్యం ఇస్తారు.
10. ఆదిత్యుడు సప్త సంఖ్య ప్రధానుడు. ఆయనది బంగారు రథం. గుర్రాలు ఏడు. సప్తమి తిథినాడు సూర్యారాధన ఎంతో ముఖ్యమైనది. ఎన్ని సప్తమి తిథులు ఉన్నా రథసప్తమి ముఖ్యమైనది. ఈ రోజునే ఆయన రథం అధిరోహించినట్లు అందుచేత రథసప్తమి అన్న పేరును సంతరించుకున్నది అని మత్స్యపురాణం చెబుతోంది.

సూర్యరథం: సూర్యుడిది బంగారు రథం. దానికి ఒకటే చక్రం. ఆ చక్రానికి ఆరు ఆకులు. రథానికి ఏడు గుర్రాలు. చక్రం సంవత్సరానికి ప్రతీక. ఆకులు ఆరు ఋతువులు ఏడు గుర్రాలు ఏడు కిరణాలు సూర్యుడు కాలానికి కర్త. ఈ విషయాన్ని ప్రాచీనులు ప్రతీకాత్మకంగాను కథల రూపంలో బోధించారు. సూర్య భగవానుడు తన సహస్ర కిరణాలతో, దివ్యతేజస్సుతో కాలాన్ని నియమబద్ధం చేస్తున్నాడు. సూర్యుడు ఏడు గుర్రాలు పేర్చిన రథంపై అధిరోహించి నిరంతరం సంచరిస్తూంటాడు. సైన్సు మాత్రం సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నదని నిరూపించింది. దేవుని చుట్టూ తిరగవలసింది భక్తులు. ఆ ప్రదక్షిణాల కారణంగానే పగలు, రాత్రి, ఋతువులు, సంవత్సరాలు మొదలైనవన్నీ ఏర్పడుతున్నాయి. దిక్కులకు ఆధారం సూర్య గమనమే.

సూర్యారాధన వల్ల ప్రయోజనాలు:
1.రామ రావణ యుద్ధ సమయంలో అగస్త్యముని శ్రీరామచంద్రమూర్తికి 'ఆదిత్య హృదయం' ఉపదేశించాడు. శ్రీరాముడు ఆదిత్య హృదయం పఠించడంవల్ల రావణునిపై విజయం పొందినట్లు రామాయణం చెబుతోంది. ఆదిత్యుడు జయాన్ని ప్రసాదించే దైవం.
2. హనుమంతుడు సూర్యుని గురువుగా పొంది సకల విద్యలు నేర్చుకున్నాడు. జ్ఞానఖనిగా పేరుగాంచాడు.
3. అరణ్యావాస సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పాండవులు సూర్యుని ఆరాధించగా, సూర్య భగవానుడు వారికి అక్షయపాత్ర ఇచ్చినట్లు మహాభారత కథనం.
4. సత్రాజిత్తు సూర్యనారాధించి, ఆయన

(37 వ పేజీ చూడండి)

# హితోక్తులు

పాలలోన పులుపు తీలతో గలసిన విరిగి
పోవునట్లు విమలమైన
తెలివి నెల్ల యాశ కలిగించి చెరుచురా
విశ్వదాభిరామ వినుర వేమ!!

భావం: ఏదైనా పులుపు పాలతో కలిస్తే పాలు విరుగును. అవి పనికిరాకుండా పోవును. అలాగే ఎంత తెలివి ఉన్నా, ఏ కొద్ది ఆశ, భ్రాంతి నెలకొన్నను అతని ఆనందం చెడి, జ్ఞానమూ నశిస్తుంది.

నవ్వకుమీ సభ లోపల, నవ్వకుమీ తల్లి తండ్రి నాథుల తోడన్
నవ్వకుమీ పరసతులతౌ, నవ్వకుమీ విప్రవరుల నయమిది!!

భావం: ముఖ్యులు నిర్వహించు సభల యందు, కన్నవారి దగ్గర, ప్రజాపాలకుల దగ్గర, పరస్త్రీలతో, బ్రాహ్మణోత్తములతో హాస్యములాడకూడదు. అది మంచిది కాదు.

అష్టౌ గుణాః పురుషం దీపయంతి
ప్రజ్ఞా చకౌల్యం దమ: శ్రుతం చ
పరాక్రమశ్చా బహు భాషితా చ
దానం యధాశక్తి కృతజ్ఞతా చ!!

భావం: ఎనిమిది గుణాలు మానవుని ప్రకాశింపజేస్తాయి. ప్రజ్ఞ, సద్వంశంలో జన్మించడం, ఇంద్రియ నిగ్రహం, విద్య, పరాక్రమం, మితంగా మాట్లాడడం, శక్తికి తగినట్టుగా దానం చేయటం, కృతజ్ఞతను కలిగి ఉండడం.

# అనుభవాలను కథలుగా, నవలలుగా అక్షరీకరించిన డా.అంపశయ్య నవీన్



తుమ్మూరి రాంమోహనరావు

తొలి పుస్తకం పేరు ఇంటి పేరుగా ,కలం పేరు ,పేరుగా మారి ప్రసిద్ధికెక్కిన రచయితఅంపశయ్య నవీన్ గారు.గత నెల 24 న 82 వ జన్మదిన వేడుకలు జరుపుకున్న దొంగరిమల్లయ్య అనే పేరుతో చాలా తక్కువ మందికి తెలుసు. ఆయన కాలరేఖలుబృహన్నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో సత్కరించటం ఆయన ప్రతిభకుపట్టిన అద్దం.

1970-73 మధ్యకాలంలో నేను కరీంనగర్ శ్రీరాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో
బి.యస్సీ చదువుకున్నాను. ఆ సమయంలో ఎకనామిక్స్ లెక్చరరుగా అదే కళాశాలలో పనిచేసేవారు గనుక ,కాలేజీకి వెళ్లి వచ్చేదారిలో ఎన్నో సార్లు చూడటం జరిగినా మాకుబోధించేవారు కాదు గనుక పరిచయాలు లేవు. ఎవరో ఒకసారి అనటం విన్నాను ఈడి.మల్లయ్య సారు కథలు రాస్తారు నవీన్ అనే పేరుతో అని. కానీ ఎన్నడూ మాట్లాడటంకుదరలేదు.ఇప్పటి వరకూ అదేమిటో సారును చాలా సందర్భాల్లో కలిసినా ప్రత్యేకంగా మాట్లాడిన సందర్భాలు మాత్రం లేవు.కాని ఆయన కథలు నవలలు స్వాతివార మాసపత్రికల్లో వస్తే చదివే వాడిని. ఐదు దశాబ్దాల రచనా ప్రస్థానాన్ని చూస్తూవస్తున్నాను . అత్యున్నత





సాహితీ శిఖరారోహణం చేస్తూ వారి కలానికి ఇంకా పదును- పెడుతూనే ఉన్నారనడానికి 82 జన్మదిన సందర్భంగా వారు విడుదల చేసిన పుస్తకమేసాక్ష్యం.

ఉస్మానియా యూనివర్సి- టీలో చదువుకునేరోజుల్లో సిటీ బస్సులో ప్రయాణం చేస్తూకంటి- తో చూచిన దృశ్యాలపై ఆలోచనల సమాహారం అంపశయ్య నవల కావడం అప్పట్లోపెద్ద సంచలనం. ఆలోచనల ధార అక్షర తరంగిణి గా మారిన ఆ నవల రచనాసం- విధానానికి 'చైతన్య ప్రవంతి' అని అలా రాయడం కష్టతరమైందో అనీ అలా సిన నవీన్ గారికి అం- పశయ్య ఇంటిపేరుకావడంలో ఆశ్చర్యం లేదు.

విద్యార్థి దశలో అంటే ఉస్మా- నియా విశ్వ విద్యాలయంలో ఎం- .ఎ.ఎకనామిక్స్ చదివేరోజుల్లో పడిన ఆర్థిక ఇబ్బంది అంపశ- య్య నవలకు మూలకారణమ- య్యింది. విలాసజీవితం గడిపే తోటి విద్యార్థుల ముందు హాస్టల్ మెస్ ఫీజు, పరీక్ష ఫీజు కట్టలేని స్థి- తి,అందరిలా సినిమాలు షికార్లు వంటి కోరికలున్నా తీర్చుకోలేని నిస్సహాయ స్థితి,తనలాంటిభా- వాలు కలిగి తనంటే ఇష్టపడే స్నేహితురాలు , తన పేదరికం కా ర ణ ం గా ఈ స డి ం చు కు న్న పెద్దింటి బాబుల గురించి చైతన్య ప్రవంతిలో రాయటం,అదీ కథం- తాఒక్క రోజులోనే దరిగినట్లు- గా రాయటం అప్పట్లో నవలా ప్రపంచం లో ఓ సంచలనం.

అంపశయ్య,ముళ్లపొదలు, అం- తస్రవంతి

రవి త్రయ నవలలుగా వెలువ- డటం - మూడు ఒకదానికొకటి గొలుసు కావడం, మూడింటిలో- ను ప్రధాన పాత్ర రవి కావడం,- మూడూ ఒక రోజు లోనే కథంతా సాగటంకారణం.ఒకటి విద్యార్థి జీవితానికి సంబంధించిన దైతే మరొకటి , ఉద్యోగ వైవాహిక ,పూ- ర్వజీవిత పార్శ్వాలకు సంబంధి-



నవి.

సినిమాలంటే మక్కువ కలిగిన నవీన్ సత్యజిత్ రే పథేర్ పాంచాలి,అపరాజిత, అపూర్వసంసార్ గొలుసు సినిమాల ప్రేరణతో గొలుసు నవలలు రాసారు.ఆ తరువాత అనేకపత్రికల్లో కథలు నవలలు

రాయటమే గాక అనేక కథలకు నవలలకు బహుమతులు కూడా పొందారు.కథలునవలలే కాకుండా అనేక విషయాల మీద వ్యాసాలు రాసారు.ఆకాశవాణి , దూర దర్శన్ద్వారా పిరసంగాలు ప్రసంగాలు చేయడమే గాక వారి రచనలు కొన్ని వారి గాత్రంలోశ్రోతలకు వినిపించారు.

నవీన్గారు ఏది రాసినా అనుభవాల ఆలంబనగా, మానవ మనస్తత్వాలవిశ్లేషణగా,అనుభూతుల ఆర్ద్రంగా ముఖ్యంగా చెడును చెండాడుతూ మానవతావాదపరిపక్వంగా రాస్తారు గనుక, రాసిన రచనలన్నీ పాఠకుల హృదయాలను చూరగొంటాయి.

దాదాపు మూడుపదులపైనే నవలలు ,ముప్పాతిక కథలు ,సాహిత్య వ్యాసాలు రాసినఅంపశయ్యనవీన్ సాహిత్య చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం నిలుపుకున్నవారు.ముఖ్యంగా తెలంగాణా నేపథ్యం వీరి రచనలలో

ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.తన జీవిత చరిత్రను తెలంగాణా సామాజిక జీవన చిత్రణమలచిన కాలరేఖలు నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ లభించింది.


వీరి అంతస్రవంతి నవలకు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం లభించింది.

వీరి రచనలు వీరికి తెచ్చిన పురస్కారాలు ఇన్నీ అన్నీ కావు.

అంపశయ్య-ముళ్లపొదలా-అంతస్రవంతి

నవలా త్రయంతో పాటు బాంధవ్యాలు , కాలరేఖలు,చెదరిన స్వప్నాలు, ఏ వెలుగులకీప్రస్థానం ,అగాధాలు,వుమెన్స్ కాలేజి,ప్రేమోన్మాదులు,సంకెళ్లు, చీకటి మూసినఏకాంతంలో, దాగుడు మూతలు , చీకటి రోజులు, చెమ్మగిల్లని కన్నులు,రక్తకాసారంమొదలైననవలలు ముప్పైనాలుగు దాకా ఉన్నాయి.

వీరు పత్రికలకు రాసిన కథలు కూడా చాలా బహుమతులే పొందాయి.వాటిని లైఫ్ ఇన్ ఎకాలేజి,ఎనిమిదో అడుగు,ప్రేమ్ అనూరాధా విత్ లవ్ ,నిష్కృతి,బంధువులు, అస్మదీయులు తస్మదీయులు అనే పేర్లతో కథా





సంపుటాలుగా పాఠకలోకానికి అందించారు.ఇవి గాక సాహిత్య వ్యాసాలు ,జీవనశైలి, సినిమా వీక్షణం పేర్లతో వ్యాససంకలనాలు ప్రచురించారు

అశీతి దాటినా ఆగని కలం ఇంకా రచనలు కొనసాగిస్తూనే ఉన్నది. ఇటీవల కొంత కాలం నుండి. ప్రతి పుట్టిన రోజున తొలి నవల రాసి ప్రచురించిన వారిలోఎంపిక చేసిన రచయిత/త్రి లకు పురస్కార ప్రదానం చేయడమే గాక తమ కొత్త పుస్తకాన్నిఒకటి ఆవిష్కరించడం జరుగుతూ వస్తున్నది.

ఇప్పుడు హనుమకొండ -వరంగల్ గర్వకారణంగా చెప్పుకోదగిన వరిష్ఠ రచయితగా ఎదిగిన అంపశయ్య నవీన్ వరంగల్ జిల్లా పాలకుర్తో మండలంలోనే వావిలాలలో జన్మించారు. వ్యాసాయికకుటుంబానికి చెందిన తల్లితండ్రులు పెట్టిన పేరు మల్లయ్య.ఇంటిపేరు దొంగరి.

24 డిసెంబరు 1941 లో జన్మించిన వీరు




అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఉన్నత విద్యనభ్యసించి కళాశాలలో అధ్యాపకుడిగా చేరిప్రిన్సిపాలుగా రిటైరయ్యారు.శ్రీమతి అనసూయ ,పిల్లలు స్వప్న,సతీష్, శశికిరణ్. ప్రస్తుతంహనుమకొండలోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

వీరికి కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం ,తెలుగు విశ్వ విద్యాలయ పురస్కారమే గాకఇంకా ఎన్నో పురస్కారాలు లభించాయి. అనేక సన్మాన సత్కారాలు జరిగాయి, జరుగుతూనా ఉన్నాయి.వీరి రచనా పాటవాన్ని గౌరవిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయంవీరికి గౌరవ డాక్టరేటును ఇచ్చి సత్కరించటం వీరి ప్రతిభకు పట్టిన అద్దం.

పలు దేశాలు పర్యటించి ప్రసంగాలు చేయడం పలు టీవీ ఛానెల్లకు ఇంటిర్వ్యూలుఇవ్వడం వంటివి చెప్పనలవి లేకుండా ఉన్నాయి. వీరి నవలలు, కథా సంపుటాలు పలుపునర్ముద్రణలకు నోచుకోవడమే గాక ఇతర భాషల్లోకి కూడా అనువదించబడ్డాయి.

కొండను అద్దంలో ఎంతని చూపగలం. విద్వాన్ సర్వత్ర పూజ్యతే అని మాత్రమేఅనగలం.

# భారతీయసంస్కృతి-కొన్ని ముఖ్యాంశాలు



(మొదటిభాగం)

శ్రీ చిలకమర్తి దుర్గాప్రసాదరావు

అపభ్రంశప్రాకృతభాషలో హేమచంద్రుడు అనే గొప్ప కవి ఉన్నాడు. ఆయన ఇలా అంటాడు.

సరహిం న సరేహిం
న సరవరేహిం ణ వి ఉజ్జాణవణేహిం
దేస రవణ్ణా హోంతి
వఢ! నివసంతేహిం సుఅణేహిం

ఓ మూర్ఖుడా! ఏ దేశమైన నదులవల్ల గాని , సరస్సులు వల్ల గాని , పెద్ద పెద్ద తటాకాలవల్ల గాని ఉద్యానవనాలవల్ల గాని గొప్పది కాజాలదు. కేవలం సంస్కారవంతులైన ప్రజలవల్లనే గొప్పదౌతుంది. బహుశ ఈ అభిప్రాయమే 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ వారికి స్ఫూర్తి కల్గించి యుండవచ్చు . దీన్నిబట్టి ఒక దేశం యొక్క గొప్పదనం ఆ దేశంలో నివసించే ప్రజల మీదనే ఆధారపడి ఉంటుందనేది నిర్వివాదాంశం .

ఈ సందర్భంలో మనదేశపూర్వవైభవాన్ని ఒకసారి నెమరు వేసుకుందాం. పాశ్చాత్యనాగరికత కళ్ళు తెరవకముందే మనదేశం విశ్వజనీనమైన సత్యాలను బోధించే వేదాలను సంతరించుకుంది. అన్ని రంగాల్లోను గణనీయమైన ప్రగతిని సాధించి ప్రపంచదేశాల్లోనే అగ్రగామి అయింది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రాచీనకాలంలోనే మనమెంతో ఉన్నతస్థితిలో ఉండేవాళ్ళం . మధ్యయుగంలోనే చాల వెనకబడిపోయాం .

ఉదాహరణకు నైతిక విలువల విషయానికొద్దాం. నైతిక విలువలు సమాజానికి వెన్నెముక వంటివి. పూర్వం మనదేశాన్ని సందర్శించిన విదేశీయులు మన గొప్పదనం వర్ణిస్తూ భారత దేశంలో ప్రజల ఇంటి తలుపులకు తాళాలు వాటికి గొళ్లేలులేవని వ్రాశాడు . పత్రాలు దస్తావేజులు అనేవి కూడ



ఉండేవి కావని వ్రాయడం చేత దొంగతనాలు గాని , ఆడిన మాట తప్పడం గాని, అవినీతి గాని లేవని తెలుస్తోంది.

Indians are so honest that they don't need any locks on their doors. Neither do they need any document in writing for the proof of an agreement, (Mr. Strabo, Famous Greek Historian).

కాని నేడు బ్యాంకుల్లోను, ఆఫీసుల్లోను ఒక రూపాయి పెన్నుకు పది రూ||లు గొలుసు కట్టి రక్షించవలసిన దుస్థితి ఏర్పడింది. నైతికంగా పూర్వం ఎలా ఉండే వాళ్ళం ఇప్పుడెలా దిగజారి పోయామో

విద్యావిషయానికొస్తే పూర్వకాలంలో మనదేశంలో నలంద, తక్షశిల, విక్రమశీల మొదలైన ఎన్నో విశ్వవిద్యాలయాలుండేవి. మన విద్యార్థులతోపాటు వందల, వేల విద్యార్థులు విదేశాల నుండి వచ్చి చదువుకునేవారు. మరో ముఖ్యవిశేషం ఏంటంటే విదేశాలనుండి వచ్చిన విద్యార్థులు ఇక్కడున్న సంస్కృతీసాంప్రదాయాలకు ముగ్ధులై తమ పేర్లు కూడా మార్చుకున్న-

వార్లు కొందరైతే , చదువు పూర్తయ్యాక విద్యాసేవ చేస్తూ శాశ్వతంగా ఇక్కడే స్థిరపడిపోయిన వారు మరికొందరు. ఉదాహరణకు Huan-Tchao ప్రకాశమతి, Tao-hi శ్రీదేవుడు , Tao-Cheng చంద్రదేవుడు , Teaching-Teng మహాయానప్రదీపుడు , Tao-Lin శీలభద్రుడు , Ling-Yun ప్రాజ్ఞదేవుడు గాను పేర్లు మార్చుకున్నారు. వీరిలో కొంతమంది ఇక్కడే శాశ్వతంగా స్థిరపడిపోయారు. ఇక గణిత , ఖగోళ, వైద్యశాస్త్రాల్లో భారతీయుల ప్రతిభ సాటిలేనిది. కాని నేడు మనం పైచదువులకోసం విదేశాలకు పోతున్నాం. చదువు కొనే వాళ్ళు ఇప్పుడు చదువును కొనే స్థాయికి దిగాజారాం . The foreign students are treated as money yielding cows awaiting to be milked అనే వార్తలు నేటి విద్యార్థుల దు:స్థితిని వివరిస్తోంది .

ఇక ఆర్థికరంగానికొస్తే మనదేశం పూర్వకాలంలో కలప, బియ్యం, మంచిగంధం, ఆహారధాన్యాలు మొ||వస్తువుల్ని సముద్రయానం ద్వారా ఎన్నో దేశాలకు ఎగుమతి చేసి విదేశాల నుండి కోట్లాది రూపాయలు సంపాదించేది. ఇక ప్రపంచంలో ఏ గొప్ప వస్తువు తయారైనా దాని ధర విజయ నగర వీథుల్లో నిర్ణయించేవారని కొంతమంది విదేశీరాయబారుల వ్రాతలవల్ల మనకు తెలుస్తోంది. కుషాను-రాజులకాలంలోనే మనకు లక్షలకొలది బంగారు నాణాలు విదేశాలనుండి లభించేవి. కానీ నేడు మనం ఎన్నో అప్పుల్లో మునిగి తేల్తున్నాం. ఒకప్పుడు ఒప్పులకుప్పా ఒయ్యారి భామగా ఉన్న దేశం నేడు పులుకుప్పా అయ్యో రామ అనుకునే విధంగా తయారౌతున్నది

ఒకప్పుడు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉన్న మనదేశం నేడు ఎన్నో రంగాల్లో వెనుకంజలో ఉండడానికి గల కారణాలు పరిశీలిస్తే మనం మన సాంస్కృతికమైన విలువల్ని మరచిపోవడం వల్లనేనని అనిపించక మానదు.

మానవ జీవితానికి సంస్కృతికి గల సంబంధం శరీరం ఆత్మకు గల సంబంధం వలె విడదీయరానిది. సంస్కృతి లేని జాతి ఆత్మలేని శరీరం వలే మృతప్రాయమే అవుతుంది. ఒక సంఘం లేదా జాతికి చెందిన ఆధిభౌతిక , ఆధిదైవిక , ఆధ్యాత్మిక విలువల సముదాయమే సంస్కృతి. వ్యక్తిపరమైన విలువలు సంస్కారం అనుకుంటే అదే సమాజపరం ఐతే సంస్కృతి అంటాం. కొంతమంది సంస్కృతిని నాగరికతను ఒకటిగా పరిగణిస్తారు. కాని రెంటికి మధ్య భేదం ఉంది. నాగరికత బాహ్యజీవితానికి సంబంధించిందైతే సంస్కృతి బాహ్యంతో పాటు ఆంతరికజీవితానికి కూడా సంబంధించింది. నాగరికత దేహధర్మమైతే, సంస్కృతి ఆత్మధర్మం అని చెప్పవచ్చు. నాగరికత వేషభాషలకు , ఆచార వ్యవహారాలకు సంబంధించిందనుకుంటే, సంస్కృతి మనస్సు, బుద్ధి, ఆత్మధర్మాలకు సంబంధించిందని స్థూలంగా చెప్పుకోవచ్చు.

ఒక్క వాక్యంలో చెప్పాలంటే ఒక సంఘంలోని అధికజనాభా యొక్క జీవనవిలువల సముదాయం సంస్కృతి. భౌతికాభివృద్ధి, సాంకేతికప్రగతి, సాహిత్యం, కళలు, ఆధ్యాత్మికచింతన, విద్య, నైతికవిలువలు మొ| అంశాలు సంస్కృతిలో అంతర్భాగాలుగా పరిగణించవచ్చు.

ఇక ఒక దేశం గొప్పదా కాదా అని నిర్ణయించవలసి వచ్చినప్పుడు ఆ దేశం ఆమోదించిన సాంఘిక , సామాజిక , ఆధ్యాత్మిక విలువలను పరిశీలిస్తే తెలుస్తుంది. ఒక సమాజం ఆమోదించిన విలువలు మంచివైతే ఆ సమాజంలో తాత్కాలికంగా దుష్టుల శాతం ఎక్కువగానే ఉన్నా అది మంచి సమాజమే. ఎందుకంటే వారు తాత్కాలికంగా చెడ్డవారైనప్పటికీ ఆమోదించిన విలువలు మంచివి కాబట్టి ఎప్పటికైనా ఆ సమాజానికి నిష్కృతి లభిస్తుంది. ఒక దశాబ్దంలో కాకపోయినా మరో దశాబ్దంలోనో, ఒక శతాబ్దంలో కాకపోయినా మరో శతాబ్దంలోనో సమాజం ఉన్నతదశకు చేరుకోవచ్చు. కాని ఉన్నతవిలువలు ఆమోదించని సమాజానికి ఎన్నటికి నిష్కృతి లేదనేది సామాజికశాస్త్రవేత్తల అభిప్రాయం. అది యథార్థమే. ఉదాహరణకి లంచం తీసుకోవ-

డం తప్పు అని సమాజం అంగీకరించిందనుకోండి. ఒకవేళ ఒకవ్యక్తి తప్పనిసరి పరిస్థితిలో గత్యంతరం లేక లంచం తీసుకున్నా సిగ్గుతో చస్తూ ఆపని మరెన్నడూ చెయ్యడు. కాని ' ఎంతో కొంత తినకుండా ఎవడు పని చేస్తాడు' అని సమాజమే లంచానికి వంతపలికిందను కోండి. ఆ సమాజాన్ని ఎవరూ రక్షించలేరు.

ఇప్పుడు మన వేదాలు , ఉపనిషత్తులు , పురాణాలు, కావ్యనాటకాలు ఆధారం చేసుకుని సంస్కృతిలోని కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిద్దాం.

స్థూలంగా పరిశీలిస్తే 1. భిన్నత్వంలో ఏకత్వం, 2. ప్రకృతిపట్ల దైవభావన, 3. సర్వమానవసౌభ్రాత్రం వంటి అంశాలు వైదికసంస్కృతి. శ్రేయస్సు, ప్రేయస్సులలో శ్రేయస్సునే కోరుకోవడం ఉపనిషత్కాలీనసంస్కృతి. శ్రేయస్సు అంటే మనకు మేలు కల్గించేది. ప్రేయస్సు అంటే మనం కోరుకునేది. చెడ్డపనికి చెడుఫలం మంచిపనికి మంచిఫలం పురాణకాలీనసంస్కృతి. 1. ఆశ్రమధర్మవ్యవస్థ, 2. పరస్త్రీలయెడ మాతృభావన, 3 నిరాడంబరత, 4. వృత్తిపట్ల గౌరవం, 4. పాపభీతి మొదలైనవి భారతీయసంస్కృతిలోని మరికొన్నిముఖ్యమైన అంశాలు. వీటి గురించి కొంచెం వివరంగా తెలుసుకుందాం.

(సశేషం)

# తం సూర్యమ్ ప్రణమామ్యహమ్

(29 వ పేజీ తరువాయి)

దయతో శమంతకమణి పొంది సుసంపన్నుడయ్యాడు.

5. మయూరుడనే మహాకవి శ్రీ సూర్యదేవుని శతకం రచించాడు. ఫలితంగా ఆయనకు గల కుష్టు వ్యాధి తొలగి పోయి ఆరోగ్యం సిద్ధించింది.

6. శ్రీకృష్ణుని పుత్రుడు సాంబుడు. భాస్కరుని ఆరాధించి రోగం నుంచి విముక్తుడైనాడు.

7. వైష్ణవులు 'సూర్యనారాయణ' అని పిలిస్తే, శివున్ని 'ఆదిత్యుని'గా శైవులు పూజిస్తారు. సూర్య జ్యోతినే గాయత్రిగా వైధిక సంప్రదాయం పేర్కొంటే, 'భానుమండల మధ్యస్థా' అని శాక్తేయులు కొలుచుకుంటారు.

8. సూర్యోపాసన మాఘమాసం ముప్పై రోజులు చేస్తే ధనధాన్య వృద్ధితో పాటు ఆరోగ్యం కలిగి ఆయుష్షు పెరుగుతుందని ఎందరో విశ్వసిస్తారు.

9. ఆయన కృప పొందేందుకు ప్రథమంగా పుణ్యకార్యాలు చేయాలి. పాపకర్మలు పూర్తిగా విడనాడాలి. రోజూ కొన్ని నిమిషాలైనా చేతులు జోడిరచి ప్రభాత వేళలో బాల భానుని రూపంలో దర్శించి హృదయపూర్వకంగా ప్రార్థించడం, స్మరించడం, జపించడం ఎంతో మంచిదంటారు విజ్ఞులు.

10. సూర్యుడు గ్రహరాజు అందుకే ఏడువారాల లోనూ తొలి వారమైన ఆదివారానికి అధిదేవత. ప్రతి ఆదివారం సూర్యుని ఆరాధిస్తే చర్మ వ్యాధులు, కంటి జబ్బులు రావని అంటారు.

"నమస్తే రుద్ర రూపాయ రసానాం పతయేనమ:
అరుణార్క నమస్తేస్తు హరిదశ్వ నమోస్తుతే'

# గోదా కళ్యాణం



కందాళం రజనీ రాణి

శ్రీవిల్లిపుత్తుర్ నందు తులశీ వనమున ఉద్భవమొందెను గోదాదేవి. ఆమెని ప్రియ పుత్రికగ స్వీకరించి , పెంచిపెద్ద చేసెను పెరియాళ్వర్. చిన్న-నాటి నుండి శ్రీరంగనాధునే పతిగా తలచి పూజించిన గోదా, రంగనాధుని శ్రీకృష్ణ రూపమున ఆరాధించి , ధనుర్మాశమందు ముప్పది దినములు తి-రుప్పవై వ్రతమాచరించెను. శ్రీవిల్లిపుత్తుర్ బృదవనముగ , తానొక గోపికగ భావించి , రంగని సేవకై సాటి గోపికలను మేల్కొలిపే పాటలే తిరుప్పావై. రంగనాథుని మెప్పించి, పరిణయమాడి స్వామిలో ఐక్యమైన వృత్తాంతమే గోదా కళ్యాణం.....

శ్రీరంగనాధుని మేలుకొలుపు

చీకటి తెరలు తొలగించి భానుడు ఉదయించే
కుహూకుహూ రాగాల భూపాలం వినిపించే
కావేరి కాలి అందియలు సవరించే
మేలుకో రంగనాథ మేలుకోవయ్య
శ్రీరంగ పురవాసుల ఏలుకోవయ్యా.

నీలాల మోమున వెన్నెలలు కురియంగ
నీ చిరుహసమున మల్లెలు పూయంగ
సొంపైన పాదాల పద్మములు విరియంగ
శేషశయనముపై నీవు వయ్యార మొలికింపగ
చూడ వేయి కనులతో వేచియున్నాము
మేలుకో రంగనాథ మేలుకోవయ్యా
శ్రీరంగ పురవాసుల ఏలుకోవయ్యా.

రామచిలకలు రంగరంగా అని పిలువంగ గజేంద్రుడు నీ సేవకై వాకిట నిలవంగ
నెమలులు పురివిప్పి నాట్యం ఆడంగ

సరసముగా సన్నాయి నాదము మ్రోగంగ
వేయి కనులతో మేము వేచియున్నాము
మేలుకో రంగనాథ మేలుకోవయ్యా
శ్రీ రంగపుర వాసుల ఏలుకోవయ్యా.

శ్రీరంగనాథుని మేల్కొలిపి , అభిషేకించి
ఇంటికి మరలేను పెరియాళ్వార్. అచట ఆయన ప్రియ పుత్రిక గోదాదేవి చెలులని
మేల్కొలుపుతో .....

రంగని పూజకు వేళయే రారే
రంగవల్లులు దిద్ద రమణులు లేవరే
మల్లెలు మొల్లలు మాలలు కూర్చరే
మాధవ సేవకై మగువలు రారే.

చల్లత్రాగగ చిన్నికృష్ణుడు వచ్చేను
వెన్నముద్దకై వేణుగోపాలుడు వేచేను
గొల్లసుద్దులు పాడ గొల్లభామలార
వేకువజామాయె వేగముగ రారే
రంగని పూజకు వేళయే రారే
రంగవల్లులు దిద్ద రమణులు లేవరే .

మది మదిని దోచేటి చోరుడే ఓయమ్మ
మరుకేళి వేళ మారుడే మాయమ్మ
రాసక్రీడ ఆడ రసరమ్య రమణుడే
రారమ్మని పిలిచే జాగుసేయక రారే
రంగని పూజకు వేళయే రారే
రంగవల్లులు దిద్ద రమణులు లేవరే.

చెలులను మేల్కొల్పిన గోదా స్వప్నావస్థలో జారుకొని కల గాంచి చేరవచ్చిన చెలులతో.......

కలగంటినే చెలి కలగంటినే
కలలోన కళ్యాణం కనుగొంటినే
కలగంటినే నేను కలగంటినే.

బ్రహ్మాది దేవతలు వెనువెంట రాగ
నారద తుంబుర తంబూర మీటగ ముత్తయిదువులు ముందుగ నడవగ
శంఖచక్రధారి శ్రీహరి అరుదెంచినటుల
కలగంటినే నేను కలగంటినే

పచ్చని తోరణాలు పందిటిలోన
వేద మంత్రాల వేదిక పైన
మంగళసూత్రము ముదముగ కట్టి
కరమును పట్టి హోమము చుట్టి
శ్రీహరి నన్ను చేకొనినట్టు
కలగంటినే నేను కలగంటినే.

కలని వివరించి, చెలులు తెచ్చిన పువ్వులు మాలగా కూర్చి తాను ధరించి చెలులతో గోదాదేవి....

చూడరమ్మా చెలులారా చక్కని మాలను
సొగసైన నా మెడలో సొంపైన మాలను
వనమాలి వక్షస్థలం చేరేటి మాలను
వధువుగ నేను ధరియించే మాలను
చూడరమ్మ చెలులారా కళ్యాణ మాలను.

అని చెలులతో పలుకుచుండ పెరియాళ్వార్ ఏతెంచి ఆశ్చర్యచకితుడై ఆవేదనతో....
"ఎంత అపచారము చేసినావమ్మ
శ్రీరంగం మాలను ధరియించి నీవు

ఏమని రంగని నేను వేడెదను
ఎటుల స్వామి నన్ను మన్నించును.''
అని దుఃఖముతో పలుకు తండ్రిని కాంచీ గోదాదేవి ....
కరుణామయుడు శ్రీరంగనాథుడు
పరమ దయాళుడు వైకుంఠవాసుడు
మదిలో రంగని మరువక నిలిపితి
రంగని తలచితి, రంగని వలచితి
స్వామిని నేను పతిగా  కోరితి
కొనుపోవుడు నను శ్రీరంగ సన్నిధికి
వివరించెద నా వినతి స్వామికి.

పెరియాళ్వార్ గోదా దేవిని కళ్యాణ మాలతో శ్రీరంగ సన్నిధికి కొనిపోవ అచట
శ్రీరంగనాథుని చూచి తన్మయురాలై ....

నిను కోరి వచ్చితిని స్వామీ
నను కావగ నీవు రా రావేమీ

ముప్పది పాశురములు ముదముతో పాడితి
ముప్పది దినములు భక్తితో కొలచితి
నీ చరణములే నిత్యము నమ్మితి
నిన్నే నా విభునిగ తలచితి
నిను చేరగ నీ వాకిట నిలచితి
నీ ప్రియసఖిగా చేకొన వేడితి
నను కావగ నీవు రా రావేమీ .

శ్రీరంగనాథుడు ఆమె భక్తికి మెచ్చి ప్రత్యక్షమై గోదాదేవిని పరిణయమాడేను.

కళ్యాణ వైభోగం కానగా రారండి
గోదా కళ్యాణం చూడగా రారండి
గోదాయే పెండ్లి కూతురు , గోవిందుడే పెండ్లికొడుకు

శ్రీరంగమే గోకులమై అలరించేను నేడండి
నిఖిలలోకం సాక్షిగా నీలమేఘశ్యాముడు
నీరజాక్షిని పరిణయమాడేను చూడండి.

ఆనందమానందమాయెనే  మా గోదమ్మ పెళ్ళికూతురు ఆయనే
శ్రీరంగనాథుడు పెండ్లికొడుకు ఆయనే
ఆనందమానందమాయెనే

శ్రీరంగనాథుడు గోదాదేవిని తనలో ఐక్యం చేసుకొనెను.        .
మంగళం మంగళం శ్రీ రంగనాయకునికి
మంగళం మంగళం శ్రీ రంగనాయకికి.

**కందాళం రజనీ రాణి**
**బ్రిస్బన్, ఆస్ట్రేలియా**
**9487708043**



# "అంతరార్ధం"

అలివేలు మంగ మొక్కరాల



"హలో....సరళా......ఎలా ఉన్నావే?

"హలో సుజాతా.... ఎన్నాళ్ళకే నీ ఫోను!?....ఎలా ఉన్నావే?"

"ఏం లేదే.... రేపు కొంచెం తీరిక దొరికింది....నీకు బ్బంది లేకపోతే.. వచ్చి కలుద్దామని ఫోను చేసా"

"తప్పకుండా రా సుజాతా! .... ఒకే ఊళ్ళో ఉన్నా ఒకళ్ళకి వీలైతే ఒకళ్ళకి వీలుకాదు ఎప్పుడూ...... పైగా దూరాలొకటి....ఆకాలేజీ రోజులే వేరు ఇద్దరం షాపింగ్ లకి...సినిమాలకి.... ఫ్రెండ్స్ ఇళ్ళకి ఎలా తిరిగే వాళ్ళం.....

"ఔనే సరళా!... అప్పుడు రికామీ మనుషులం కదా! బాధ్యతలూ,. పూచీలూ లేని బిందాస్ జీవితం.....ఔను సుజాతా! మీ అత్తగారు...ఇక్కడే ఉన్నారా?

"ఆ....ఆ....ఇక్కడే ఉన్నారే!"

"అబ్బా!.....ఇక్కడే ఉన్నారా?"

"ఉంటే ఏమైంది?" "ఏం లేదు..... ఆవిడ ఉంటే...నీతో కంటే ఆవిడతోటే ఎక్కువ మాట్లాడవలసి వస్తుంది...తన కష్టాలు....మీపై నిష్ఠూరాలు ఏకరువు పెడుతూ వాయించి వదిలి పెడుతుంది. ..అదీ నా బాధ.""పోనీ లేవే ఏదో పెద్దావిడ....అవేం పట్టించుకోకు . మనం ఒకసారి కలవచ్చు.... కొంత టైమ్ కలిసి గడపవచ్చు.... ఓకేనా... తప్పకుండా రా మరి"

"సరే ఐతే ....వస్తాలే"

* * * *

"నమస్కారం పిన్నిగారు బాగున్నారా?"అంది సుజాత లోపలికి వస్తూ.

"రామ్మా!.....రా....చాలా రోజులైంది వచ్చి...ఉదయం నుంచి హడావిడి పడిపోతోంది నీ ఫ్రెండ్. నువ్వు వస్తావని"

"ఎలా ఉన్నారు... ఆరోగ్యం బాగుందా?" ఏం ఆరోగ్యమో. ఏవిటో.....మోకాళ్ళ నెప్పులు....ఆయాసం..... సుగరు....బి.పీ.....వీటన్నింటికీ మింగే మందులతో.... ఎసిడిటీ ప్రాబ్లం....నాకూ....ఓ ఆడపిల్ల ఉంటే కష్టం సుఖం



పంచుకునేది...... అమ్మా!... ఎలా ఉన్నావంటూ క్షేమసమాచారాలు కనుక్కునేది..... నాకా అదృష్టం లేదు"అంది కాంతమ్మ బాధపడిపోతూ! "ఇప్పుడేమైంది పిన్నిగారూ!.... మీ ఇద్దరు కొడుకులూ,.... కోడళ్ళూ మిమ్మల్ని బానే చూసుకుంటారు కదా!" "ఏం చూసుకోవడమో.... వాళ్ళ పనులు వాళ్ళవి....వాళ్ళ ప్రపంచం వాళ్ళది......నన్ను పట్టించుకునేవాళ్ళు ఎవరు చెప్పు.....మా కాలంలో వాళ్ళలాగా.....ఎవరికీ భయభక్తులు లేవు. ఒకమాట అంటే పదిమాటలంటారు....విసుగులూ కోపాలు చూపిస్తారు....." కాంతమ్మ గారి మాటల్లో తమ తరం వారు ఆరళ్ళూ.....కోడరికాలూ భరిస్తూ,.... అష్టకష్టాలు పడ్డారని... ఎలాంటి స్వతంత్రం లేని ఒక నిస్సారమైన జీవితం గడిపి ఎంతో కోల్పోయామన్న. అసంతృప్తి తో పాటు.నేటి తరం వాళ్ళు ఎంతో సుఖపడిపోతున్నారన్న మనసులోని దుగ్ధ వ్యక్తం అవుతూ ఉంటుంది. "అలాఅంటారేవిటి.పిన్నిగారూ!"? "ఔను సుజాతా!....నన్ను మేనరికమే ఇచ్చారు`....మా అత్తగారు చాలా స్ట్రిక్ట్....పెద్దవాళ్ళ ముందు కూర్చుంటే తప్పు.... నుంచుంటే తప్పు.... నవ్వితే తప్పు...మొగుడితో మాట్లాడితే తప్పు.... నువ్వు నమ్ముతావో లేదో....మా అత్తయ్యా,...మా పెద్దాడపడుచూ ....నేను తొందరగా లేవలేదనో, సరిగ్గా వండలేదనో....ఎదిరించి సమాధానం చెప్పాననో కొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి తెలుసా" అయ్యో! మరీ కొట్టడం ఏంటి పిన్నిగారూ!" పైగా మేనత్త అంటున్నారు" "ఆదేకదా సుజాతా చెప్పేది తలుచుకుంటే ఇప్పటికీ దుఃఖం వస్తుంది మా తరం వాళ్ళం ఎన్నెన్ని కష్టాలు.... ఎన్నెన్ని అగచాట్లు పడ్డామో ఆరోజుల్లో అని" "సుజాతా!....గుడ్డిలో మెల్ల ఏవిటంటే.....మా మామయ్య దేవుడనుకో!....ఏదో చిన్న పిల్ల.... తెలిసీ తెలియక ఏవో పొరపాట్లు చేస్తుందిమెల్లగాచెప్పిచేయించుకోవచ్చు కదా! పాపం ఎందుకిలా బాధ పెడతారు అనేవారు " "ఔనా!!??..... ఇంతకీ మీ అత్తగారు , మామగారు కాలం చేసి ఎన్నాళ్ళయింది పిన్ని గారూ?" "అబ్బో.... చాలా కాలం అయింది ఇంచుమించు ముప్పై సంవత్సరాలు అయిఉంటుంది." "పిన్ని గారూ....మీ అత్తగారు పోయి ముప్పై సంవత్సరాలు ఐనా... ఆరోజుల్లో ఆవిడ పెట్టిన కోడరికం.... సూటీపోటీ మాటలూ...దెప్పుళ్ళూ....ఇబ్బందులూ...కష్టాలు.... నిన్న. మొన్న జరిగినట్టు బాధ పడుతున్నారు..... అలాగే కొంతలో కొంత మీ మామగారు ఇచ్చిన సపోర్ట్ కూడా మీరు మర్చిపోలేదు. దేవుడిలా సహాయపడ్డారని ఇన్నేళ్ళ తరువాత కూడా గుర్తు పెట్టుకున్నారు." "పిన్ని గారూ! నేను చెప్పేది ఏంటంటే మన ప్రవర్తనతో, నడవడితో మాట తీరుతో మన్ని అందరూ మంచి మనిషి గా గుర్తుంచుకోవాలా.....నలుగురినీ నానా మాటలూ అంటూ.... ఇబ్బంది పెడుతూ....ఆవిడో బ్రహ్మ రాక్షసి అనిపించుకోవాలా...... ఏదైనా మన చేతుల్లోనే ఉంది. మంచైనా....చెడైనా అనుభవించిన వారు ఏళ్ళకి ఏళ్ళు గడచినా గుర్తుంచుకుంటారు ఏమంటారు పిన్ని గారూ?" అంది సుజాత.. మనసులో అంతర్మధనం మొదలు కాగా కాంతమ్మ సుజాత మాటల్లోని "అంతరార్ధం" గ్రహించింది !ఇది ఆవిడ లో ఓ మంచి మార్పు కే దారితీస్తుందని ఆశిద్దాం!

# గీతోద్భవ స్థలం కురుక్షేత్రం





"సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః

పార్థోవత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతుం మహత్"

`గీతా మహాత్మ్యమ్

వేదాంతములన్నీ ఉపనిషత్తులు ` సర్వోపనిషత్సారము గీతామృతం (భగవద్గీత), (శ్రీ వేదవ్యాస మహర్షి విరచితమైన మహాభారతం (క్రీ. పూ.5000పైన)లోని 700 శ్లోకాలు గల శ్రీమద్ 'భగవద్గీత'. కురు పాండవుల యుద్ధ సమయంలో శ్రీ కృష్ణ భగవానునిచే అర్జునునికి ఉపదేశింపబడిరది. స్వామి వివేకానంద, మహాత్మగాంధీ లాంటి మహాపురుషులను ప్రభావితం చేసి కార్యోన్ముఖులను గావించినట్టి 'భగవద్గీత కురుక్షేత్రంలో ఉద్భవించింది. మార్గశీర్ష శుక్ల ఏకాదశి రోజు కురుక్షేత్రంలో అర్జునునికి కృష్ణుడు ప్రబోధించి కార్యోన్ము ఖుణ్ణి గావించాడు. అందుకే ఆ రోజు 'గీతాజయంతి'గా జరుపుకొంటున్నాము.

ప్రస్తుతం ఈ ప్రదేశంలో పురాతనమైన మర్రిచెట్టు, కృష్ణా ర్జునుల రథం ఉంది. దీన్ని 'జ్యోతిసార్' అని అంటారు. కురుక్షేత్రంలో తప్పకుండా చూడవలసిన ప్రదేశమిది. ఇక్కడే మహాభారత వీరులకు సంబంధించి చిన్న విగ్రహాలు ఆలయాలు ఉన్నాయి. ప్రక్కనే 'భీష్మకుండము' ఉంది. పవిత్ర మైన ప్రశాంతమైన వాతావరణం మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది.

ఇక్కడికి అతిసమీపంలోనే బ్రహ్మచే నిర్మితమైన అతి పెద్ద సరస్సు ఉంది. ఇదే బ్రహ్మసరోవరం. ఇక్కడ 'దుర్యోధ నుడు' కురుక్షేత్ర యుద్ధాంతంలో దాగినట్లు భీముడు ఆయనను వధించినట్లు చెప్పబడుతుంది. బ్రహ్మసరోవరంలో స్నానం పుణ్య ప్రదం. ఇక్కడ గల మైదానంలో 'కృష్ణార్జునుల రథం' మనల్ని మంత్రముగ్ధుల్ని గావిస్తుంది. శిల్పకళావైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ ప్రాంతం పరిశుభ్రంగా, పచ్చదనానికి ఆలవాలంగా ఉంది. ఇక్కడ పురాతనమైన సర్వేశ్వర శివమంది రం దర్శింపదగినది.



'భగవద్గీత'లో పద్దెనిమిది (18) అధ్యాయాలు, 700 శ్లోకాలున్నాయి. సాంఖ్య, కర్మ, జ్ఞాన, భక్తి యోగాలు విశదంగా తెలుపబడ్డాయి.

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో స్వజన సముదాయాన్ని చూచి అర్జునుడు తన విద్యుక్త క్షత్రియ ధర్మాన్ని మరచిపోతాడు. అర్జునుని కార్యోన్ముఖున్ని కావింపడానికి శ్రీకృష్ణభగవానుడు ఉపదేశించినదే భగవద్గీత`

అందులో ప్రతి శ్లోకం మహత్వపూర్ణమైనదే. మనల్ని జాగృతులను చేస్తాయి. అయితే కొన్ని...

1. దుఃఖేషుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః।

వీతరాగ భయక్రోధః స్థితధీర్ముని ఉచ్యతే ॥

(సాంఖ్య యోగః 2`8)

దుఃఖములకు కృంగిపోనివాడును, సుఖములకు పొంగిపోనివాడును ఆసక్తి ని, భయక్రోధములను వీడినవాడును అయినట్టి మననశీలుడు (ముని) స్థితప్రజ్ఞుడనబడును.

2. కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన।

మా కర్మ ఫలహేతుర్భూర్మాతే సఙ్గో-స్త్వ కర్మణి॥

(సాంఖ్య యోగః 2`47)

(అర్జునా) నీకు కర్మను చేయుటయందే అధికారము కలదు. కర్మఫలముల నాశించుట యందే నాడును నీకధికారము లేదు. కర్మఫలములకు నీవు కారణభూతుడవు కాకుము. మరియు కర్మలు మానుట యందును నీకాసక్తి కలుగుకుండుగాక!

3. శ్రేయన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్

స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః

(కర్మయోగం ` 3.35)

పర ధర్మాచరణము భయావహము.

4. యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।

అభ్యుద్ధాన మధర్మస్య తాదాత్మానం సృజామ్యహమ్॥

(జ్ఞానయోగం 4`7)

ధర్మమునకు

హాని కల్గినపుడు, అధర్మము పెచ్చు పెరిగినప్పుడు నన్ను నేను సాకారరూపంతో ఈ లోకంలో అవతరింతును (శ్రీకృష్ణభగవానుడు)

5. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్।

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥
(జ్ఞానయోగము 4`8)

సాధు, సజ్జనులను సంరక్షించుట కొరకును, దుర్మార్గు లను వినాశమొనర్చుట కొరకు ను ధర్మమును లెస్సగ స్థాపించుట కొరకును నేను ప్రతి యుగము నందు ను అవతరించు చుందును.

6. పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యా ప్రయచ్ఛతి।

తదహం భక్త్యుపహృత, మశ్నామిప్రయతాత్మనః॥
(రాజవిద్యారాజ గృహ్యాయోగము 9`26)

ఎవరు నాకు భక్తితో ఆకునుగాని, పువ్వునుగాని, పండునుగాని, జలమును గాలి సమర్పించుచున్నాడో అట్టి పరిశుద్ధాంతంకరణుని యొక్క (లేక పరమార్థయత్న శీలుని యొక్క) భక్తి పూర్వకముగ నొసంగబడిన ఆ పత్ర పుష్పాదులను నేను (ప్రీతితో) ఆరగించుచున్నాను (అనుభవించుచున్నాను).

7. తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్

అనికేతః స్థిరమతిర్భక్తి మాన్మే ప్రియో నరః
(భక్తియోగము 12`19)

శత్రువునందును, మిత్రునియందును, మానావమానము లందును, శీతోష్ణ సుఖదుఃఖములందును సమముగా నుండువాడును, దేనియందును సంగము (ఆసక్తి, మనస్సంబంధము) లేనివాడును, నిందాస్తుతులందు సమముగా నుండు వాడును, మౌనముతో నుండువాడును (లేక మననశీలుడును), దేనిచేతనైనను (దొరికిన దానితో) తృప్తిని బొందువాడును, నిర్దిష్టమగు నివాసస్థానము లేనివాడును (లేక గృహాదులందాసక్తి లేనివాడును), నిశ్చయమగు బుద్ధిగలవాడును, భక్తితో గూడియుండువాడునగు మనుజుడు నాకు ఇష్టుడు.

8. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్

స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే
(శ్రద్ధాత్రయ విభాగము 17 `15)

ఇతరుల మనస్సును బాధింపగలిగింపనిదియు, సత్యమైనదియు, ప్రియమైనదియు, మేలు గలిగించునదియు నగు వాక్యమును, వేదాదుల యొక్క అధ్యయనమును అభ్యసించుట. (వేదము, ఉపనిషత్తులు, భగవద్గీత, భారత భాగవత రామాయణాదులు మున్నగువానిని అధ్యయనం చేయుట, ప్రణవా ది మంత్రములను జపించు ట) వాచిక తపస్సని చెప్పబడుచున్నది.

9. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ

అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః
(మోక్షసన్యాస యోగము 18 ` 66)

సమస్త ధర్మములను విడిచి పెట్టి నన్నొక్కని మాత్రము శరణుబొందుము. నేను సమస్త పాపములనుండియు నిన్ను విముక్తునిగ జేసెదను.

ముఖ్యంగా మానవుణ్ణి కార్యోన్ముఖుణ్ణి కావించడానికి, తనను తాను తెలుసుకొని, జీవితంతో అభివృద్ధి చెందడానికి, భగవద్గీత పఠనం ఉపయోగపడుతుంది.

అందుకే నేడు దేశంలోని ప్రముఖమైన 'మేనేజ్‌మెంట్' కళాశాలల్లో ఇది పాఠ్యాంశంగా బోధింపబడుతుంది.


ఢిల్లీ ` చండీఘడ్ మార్గంలో ఢిల్లీ నుండి 200 కి.మీ. దూరంలో మూడు ` నాలుగు గంటల రోడ్డు మార్గంగా కురుక్షేత్రం చేరుకోవచ్చు. హైదరాబాద్ నుండి ఢిల్లీకి రైలు` రోడ్డు మార్గాలున్నాయి.

ఆచార్య మత్స్యరాజ హరగోపాల్

hargopal48@gmail.com

# శ్రీ వచన భూషణం

శ్రీ ముడుంబై వెంకటాచార్యులు



4.అరియాత వర్ధంగళై అడైయవరిత్తు ఆచార్య కృత్య త్రైయుమ్ ఉపాయకృత్యత్రైయుమ్ పురుషకారకృత్యత్రైయుమ్ తానేయేరిట్టిక్కొళ్ళు కైయాలే మహాభారతత్తిల్ ఉపాయవైభవం శొల్లిత్తాయిత్తు. అర్ధం:-ఆచార్యునిగా కృష్ణావతారం లో అర్జునుని ద్వారా తెలియని అర్ధములు పూర్తిగా తెలిపిన కృత్యము తనను రక్షకుడని భావించే పాండవులకు విజయం లభించే విధంగా ఉపాయకృత్యము.ఇతరుల దుఃఖము చూసి సహించలేక వారికి హితాన్ని కలిగించాలని భావించే పురుషకారస్వరూపిణి తన అర్ధాంగి కృత్యమును తానే నిర్వహించడం మహాభారతం లో పాండవులకు విజయం సాధించిన ఉపాయ వైభవం వివరించారు.

వివరంగా:-శ్రీకృష్ణపరమాత్మ అర్జునుని ద్వారా తత్వవివేకము మొదలు ప్రపత్తి పర్యంతం తెలియని అనేక విషయాలను భగవద్గీత ద్వారా మనకు తెలియజేయడం జరిగింది.కురుక్షేత్ర యుద్ధ ప్రాంగణంలో అర్జునుడు కృష్ణపరమాత్మ తో యుద్ధం లో నాబంధువులందరినీ చంపి పాపంచేయలేనని దుఃఖిస్తూ ఉంటే కృష్ణపరమాత్మ పరులదుఃఖం చూసి సహించలేని పురుషకార విభూతురాలు (స్వామి అర్ధాంగి) వలే అర్జునుడు విషయం లో ఓదార్పు మాటలతో అర్జునా నీవు దేహం ఆత్మ ఒక్కటే అన్నభావంతో ఉన్నావు.ఇప్పుడు నీదేహానికి సంబంధించిన బంధువులే బంధువులు అనుకుంటున్నావు. నీజీవాత్మ ఈశరీరం వదలి ఇంకో శరీరాన్ని ధరిస్తే పాతబంధుత్వాలు తొలగి కొత్త బంధుత్వాలు ఏర్పడతాయి.వీటికోసమా నీదుఃఖం జీవుడు నిత్యం ఉండేవాడే అతడు ధరించే శరీరమే నశిస్తుంది. శరీరం లేని జీవుడు కంటికి కనిపించడు. జీవస్వరూపం తలవెంట్రుక చివరి కొసను నూరు భాగాలు చేసి అందులో ఒక భాగాన్ని తీసుకుని నూరు భాగాలు చేసి అందు ఒక్క భాగం ఎంత ఉంటుందో అంత కంటికి కనిపించనంత సూక్ష్మంగా ఉంటుందని ఉపనిషత్తు తెలియజేస్తోంది.మనంచిరిగిన వస్త్రాలు వదలినూతన వస్త్రాలు ధరించినట్లు జీవుడు పాతశరీరం వదలి నూతన శరీరం ధరిస్తాడు. గాన జీవుడు దేహానికి సంభందించిన బంధువులు బంధువులు కారు."-



సర్వస్య చాహం హృది సన్నివిష్ణోః" నేను అందరి హృదయాలలో తామరాకు పైనీటి బొట్టులా వారి పాప పుణ్యాలు అంటకుండా ఉంటా ."సమోహం సర్వభూతేషు నమేద్వేషో అస్తిన ప్రియ" నాకు అంతా సమానం నాకు ఇష్టులు గాని శత్రువులు గాని లేరు."అహంకార విమూఢాత్మ కర్తాహం ఇతి మధ్యే" జీవుడు ధరించిన శరీరం లోని ఇంద్రియాలు ప్రకృతి మాయకు వశపడి తనది కాని ప్రకృతి సంపద అంతా తన సొంతం చేసుకోవాలని అహంకారం తో తనకు అడ్డు తగిలిన వారిని హింసిస్తూ ఉంటారు."ఇంద్రియాణి ప్రమాధీని హై,జాతి ప్రసభం మనః" జీవుడు పరమాత్మ అనుగ్రహం కోరుకుంటూ పాపం పనులను చేయరాదని నిశ్చయించుకున్నా జీవుడు ధరించిన శరీరం లోని ఇంద్రియాలు ప్రకృతి విషయాలపైకి ఆకర్షింపబడి మనస్సును బలవంతంగా నైనా లొంగదీసుకునే శక్తి కలిగి ఉంటాయి."అసంశయం మహాబాహో మనోదుర్నిగ్రహం చలమ్" మన మనస్సు చాలా చంచలమైనది దీనిని కట్టడి చేయడం చాలా కష్టం."-మన్మనా భవమద్భక్తో మద్యాజీనాం నమస్కురు"సదా మనస్సు నాపై లగ్నం చేస్తూ, నన్నే ప్రేమిస్తూ,నన్నారా ధరించే వారు ప్రకృతి మాయ వలలో చిక్కరు .ఇది సత్యం.ఒకవేళ ఈపని మాకు సాద్యం కాదు అనిపిస్తే "మామేవ ప్రపద్యన్తే మాయామేతాం తరన్తితే" ఎవరైతే నన్ను శరణు వేడుతారో వారు ఈమాయను అతిక్రమించి నాఅనుగ్రహం తో నాసన్నిధికి చేరుతారు.అంటూ ఆచార్యునిగా అర్జునునికి తెలియని విషయాలు వివరించి కార్యోన్ముఖుని గావించారు. పురుషకారధర్మాన్ని తన అర్ధాంగియేకాదు తానూ సమర్ధవంతంగా నిర్వహించి గలనని అర్జునుని దుఃఖాన్ని తొలగించాడు. మహాభారతం లో పాండవులు సదా పరమాత్మను నమ్మి ఆశ్రయించి నందున స్వామి ఉపాయకృత్యవైభవం ప్రదర్శించి విజయాన్ని అందించారు.

భగవద్గీత చరమశ్లోకం ద్వారా మన అందరికీ మాశచః దుఃఖించవద్దు.మామేకం శరణు వ్రజ నన్నే శరణువేడండి సర్వపాపేభ్యో మీపాపాలన్నీ మొత్తంగా తోలగించి మోక్షయిష్యామి మోక్షాన్ని అందిస్తా.అని మాట ఇచ్చారు.

# సాహచర్యం

మాధవపెద్ది సత్యప్రియ

నువ్వున్న ఆ లోకం అంత బాగుందా?
అందరినీ వీడి త్వరపడి వెళ్ళిపోయావు!
నేను లేచేవరకూ ఆగనైనా లేదు!
ఎవ్వరికీ వీడుకోలు పలుకనైనా లేదు!

ఎన్ని సంవత్సరాలైంది నీ కమ్మని పిలుపు విని!
కంటినిండా ప్రశాంతంగా నిద్రపోయి!
నీవిక తిరిగిరావనే నిజం నమ్మనంటుంది
నీకోసం పడిగాపులు కాసే నా యీ పిచ్చిమనసు!
దానికి సద్దిచెప్పి ఒప్పించడం ఎవరికి తెలుసు?

పిల్లలకోసం మొహాన నవ్వు నింపుకొని
తిరిగేస్తున్న కపట నటిని నేను!
నవ్వు చాటున ఉన్న మూగ వేదనని గ్రహించగలవా?
చాటుగా కార్చే కన్నీరు నీవు చూడగలవా?
నిన్ను చేరాలన్న నా తపననెరుగగలవా?

నా కన్నీటి ధారలకి అంతనేదే లేదెందుకో!
ధారాపాతంగా రాలుతూనే ఉన్నాయి!
ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందో ఇవి ఆగడానికి!
బరువు మోయలేని నా యీ మొండి గుండె
ఇక ఎంతోకాలం కొట్టుకోలేనని మొరాయిస్తోంది!
ఎంతో కాలం సాగలేని జీవితంగా ఉందిది!

జంటలేని పక్షిలా ఒంటరయ్యింది జీవితం!
ఇక కలలకే పరిమితమా మన సాహచర్యం?


ശരണമയ്യപ്പാ
SARANAM AYYA


సంక్రాంతి శుభాకాంక్షలు


పీలే


పీలే ఆటకు ఒక మచ్చు తునక